THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY

OU_204558

UNIVERSAL
LIBRARY

OUP—556—13-7-71—4,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T891.827 G19M Accession No. PG T42

Author గంగాదేవి.

Title మధురావిజయము.

his book should be returned on or before the date last marked below.

శ్రీ

శివాభ్యాంనమః

వీరకంపరాయచరిత్ర

మను

శ్రీమధురావిజయము

ఇది

నందవోలు గ్రామవాస్తవ్యులైన

బ్రహ్మశ్రీ తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రిగారిచే విరచితము

శ్రీ విజయనగర సింహాసనాధీశ్వరుండైన

బుక్కదేవరాయని కోడలగు

గంగాదేవి

రచించిన ధర్మ్య చరిత్రాత్మకమైన గీర్వాణ కావ్యమునకు

నాంధ్రీకరణము.

ప్రథమ ముద్రణము 1000 ప్రతులు

కమలా ముద్రాక్షరశాల, తెనాలి.

కాపీరైట్

నివేదిక.

సజ్జనులారా !

ఈకావ్యము సంస్కృతమున స్త్రీకృతి. ఆయమ కర్ణాట విజయాపురీ సంస్థానాధీశ్వరుఁ డగు బుక్కభూపాలుఁ గోడలు. వీరకంపరాయని పట్టపుదేవి. ఇందలి శైలి కచ్చెరువడి నే నాంధ్రీకరింప నెంచితిని. కాని సద్గ్రంథమునఁ గొంతకొంత శిథిలమైనట్లు ముద్రితమై యుంటచే, నింతకాలము సందేహించి యూరకుండియు స్నిగ్ధుల ప్రేరణయు, రసపరతయు నాంధ్రలోకమున కీయున్నంతవఱకైన వెల్లడి సేసి కృతార్థుఁడ నయ్యెదఁ గాక యను నుత్సాహంబున నాసపడ నింతవఱకుఁ బూర్తి సేయఁ గలిగితిని. పూరకొనలేక, శిథిల భాగంబుల నొకరీతిగా సమకు వేసిన నాసాహస మభియుక్తులు క్షమింప నర్హులు. రసభంగము దోపకుండ నిదిచదువుకొనుచు వారి త్రాంశమునకు మూలము పూర్తిగా దొరకిన యెడల దానిన గ్రహింతురు గాక యని, తద్జ్ఞులఁ బ్రార్థించెద. ఇట్టి సరస మగు కావ్యము నొసఁగ కేఁజాలక దీనిలో వ్రాసిన సందర్భముతో నాగురువరులగు శ్రీ, ముదిగొండ నాగలింగశాస్త్రుల వారికిఁ గృతి సమర్పణ మొనరించి సఫలశ్రముఁడ నైతిని. తక్కువిషయము లెల్లఁ గ్రంథమే తేటపఱచెడు నని, విస్తరభీతి విన్నవించుకొనుచున్నాఁడ.

ఇద్దాని ముద్రింపించుటకు ముందుగా కావలసిన కాగితములకెల్ల మూల్యము నొసగి నాయందలి భక్తిం గనుపింపం జేసిన, శ్రీ, లక్ష్మమ్మ దేవమ్మ కేశవ రయిస్ మిల్ కంపెనీ మేనేజరును శ్రీ, రామకృష్ణ రయిస్ అండ్ ఆయిల్ మిల్ కంపెనీ మేనేజర్లును, సంతతము గ వ్యాపారలాభము నొందుచు నిష్టధర్మకార్యము లనేకములుగ నెరవేర్చి, యైహికాముష్మిక సుఖంబు లందెదరుగాక యని దీవించుచు నింతటితో విరమించుచున్నాను.

ఇట్లు,

పాండేపల్లి రాఘవనారాయణ శాస్త్రి.

శ్రీ శివాయ గురవే నమః

సీ. శ్రీ పుష్పగిరి యతి । సిద్ధాశ్రమాస్థాని
    [illegible] శాస్త్రా । [illegible]
  [illegible] వృషాక । [illegible]
    నిం మన్త్రా వధా । [illegible]
  జరిపించి [illegible] । శతవధానమ్ములు
    గురుశక్తి [illegible] నా । [illegible]
  సంతరించితి జన్మ । సాఫల్య మాచార్య
    మధు రాజ రాజేంద్ర స । మర్పణమున
తే. నుత్తమ క్షత్రియోదార్య । వృత్తి పూత
  సీతమాంబ ప్రతిష్ఠింప । సిరుల మించు

హాసము కృతిపతిగాఁగ నే । డెసఁయఁ జేసి
తమ్మచతురంత యూనోత్స । వమ్ము బ్రాహ్మి!

సీ. మహితోల్లాసు నోసగ్చితమ్మమును న । నల్లిశ కృత్య
ర్పణ । ప్రహితామేయ పుణోత్సవాకలన చేఁ । బ్రావీణ్య
మొప్పార శా । స్త్ర హితో క్తి న్నెఱయించి తియ్యో డ
సుసి । ద్ధంబౌ జుమీ! కారణో । స్వహాము ల్సద్గుణము
ల్స్వకార్య గములు । న్నాక్రమించు వాగీశ్వరీ!

శా. ఆయుష్మంతునిఁ జేయుమో జనని! ని । ద్యార్థిం గవి
స్మత్సుతుఁ । శ్రేయస్కాముని దత్తదాశ్రయుని సు ।
శ్రీరాఘవోపాఖ్యునిఁ । నాయుల్లాసముపొంగ నీనెఱిన
యీనారాయణాభిఖ్యునిఁ । శ్రీయుఁ సంతతి సౌఖ్యముఁ
యశము భా । సిల్లం గయామూ ర్తివై.

తే. మొనసి తీవంబ! వాగర్థ । మూర్తి వగుచు
నర్థనారీశ్వరాహ్వయ । మైన తత్వ
మై జగత్కారణంబవ । నైన నీదు
మహిమ శ్రీదేవిపతి వీవి । మనుచుగాత.

తే. వాసిగలుగు తాడేపల్లి । వంశమునను
బుట్టి పుట్టిన యది మొద । ల్పాణ్యరాశి
వైన నిను గొల్చు చేధర్మ । మని మెలంగు
వాఁడ వేంకటప్పాభిఖ్య । వటులువాఁడ.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
2	6	కావ	కావ్య
5	2	హీంర	హార
11	13	మాంశి	మాంవి
12	12	ఉష్ణు	జిష్ణు
14	6	మైన	యెన
19	9	నేప్ప	నేర్పు
21	16	బడునాని	బడినవి.
27	15	మేల్మి	మెఱుఁగు
31	7	మగుట	ముగా
33	19	నీవ	నవ
45	16	ప్సరస	చ్చరల
47	11	చాగు	చాగి
52	2	శాలి	శాగి
55	7	కలిత	గళిత
57	11	లగు	లంగు
59	15	కదా	కాని
70	19	కందు	కంచు
77	9	నిచా	నియంగచా
91	23	యవ్వ	య్యవ
97	13	జిఘృ	జిఘు
,,	16	బుఢ	బునఁడ
100	19	కృష	కృష్ణ
101	5	య్యృవనే	య్యవనీ

ఓం

శ్రీపరమేశ్వరాయనమః

శ్రీ మధురా విజయము

ప్రథమాశ్వాసము

శ్రీనాథుండు సగం బపర్ణనగముం । జేకొన్న లేకున్న
య । న్నైనా నా భువనంబులుం దనదు లీ । లార్థం
బులై యుండ వి । ద్యా నిష్ణాతుల తత్త్వదృష్టి కభి
ల । ష్యంబైన తేజంబు ని । త్యానందంబుగ నాగ
లింగ గురు శి । ష్యాఘుంబుం బాలించెడున్. 1

వ. అని సకల భువనాధిష్ఠానంబై నిష్కలంబైన బ్రహ్మంబు
నభిధ్యానించుచుం దదభియోగ ప్రసృత ప్రజ్ఞానుసారిణి
యగు వాణిం గైకొని యున్న సమయమ్మున. 2

క. భాషా విశేష గతముల
శేషంబులు నెఱుఁగు ప్రోడ । శివయోగి సభా
భూషణము నాగలింగ మ
నీషి ననుం బిలువనంప । నేనతిభక్తిన్. 3

సీ. కావ్యరసంబులా । కలిదీరఁ గ్రోలి మ
త్తతఁ జెందియున్న సో । దరుల తోడ
శాస్త్రార్థములయు ర । సజ్ఞమూరసనయ
న్భావంబుఁ దెలుపు బాం । ధవుల తోడ
నీ పదంబున నె మా । కీపదం బనియెడు
కరణి మించెడు శిష్య । వరుల తోడ
వైదిక లౌకిక । వ్యాపార పరిణత
త్వము నొంది యున్న మి । త్రముల తోడ

తే. సాంధ్య సమయోచితాచార । సమితిఁ దీర్చి
కుశ మృగాజిన సంస్తృత । కుతల మొనసి
సరసముగ మాటలాడు నా । చార్యవరున
కెఱఁగి పనియేమి యనుడు న । న్నెంతొ సేసి. 4

తే. మృదుమధుర భావసరస గం । భీర బంధ
మైన కావ్యం బొకండు మా । కప్పనంబొ
నర్ప గావలె ననుచుఁ జి । ర్నగవు తోడ
నర్హణీయుఁడు నన్ను । నర్హణలఁ దనుప. 5

వ. పారవశ్యంబున నేనంతవాడ నయుఁకొని మున్నను నేనట్టి భావంబుగల వాఁడనగుటంజేసి గురుదక్షిణ సమర్పింపనిది గదా తఱియని తలఁచి యంతకుమున్న సంకల్పితంబగు

గంగాదేవి విరచిత మధురావిజయ కావ్యాంధ్రీకరణ
మీకృతికి నర్హమైనదిగా నెంచి పూజ్యపాదుఁడగు నస్మజ్జ
నకుండొకపరి ప్రస్తావవశంబునఁ జెప్పిన †"శివునకో" యను
పద్యము భావంబు భావగోచరంబగుటయు పొలితిగల
రసజ్ఞుఁడు కృతిపతిగా దొరకుట నాభాగ్యమయని మెచ్చి
యప్పనికిం బూనుకొంటి నింకఁ బావనంబగు నస్మద్గురు
వరువంశం బభివర్ణించెద. 6

సీ. సర్వోత్తమం బైన సప్తర్షి మాలికకు
ధన్యుఁడెవ్వాఁడు మ । ధ్యమణిభూతుఁ
డెల్లలోకంబుల । నెల్లకాలంబుల
నెవ్వానికీర్తియ । హీనమరయ
బ్రహ్మమెచ్చించి యె । వ్వాఁడు వేదంబుల
నవతరింపఁగఁ జేసె । నవనిమీద
శ్రీరామమూర్తికి । బ్రీతిమై నెవ్వాఁడు
వేల్పులఁ బనిగొని । విందొనర్చెఁ

తే. బ్రలయ కాలంబులందున । పవ్యయుండు
చిరతపస్సం ప్రబుద్ధాత్మ । సిద్ధమూర్తి
వర్ణనాతీతుఁడల భర । ద్వాజమౌని
వెలయునాఘును వినకున్న । వీనులున్నె. 7

---

† ష. శివునకో రామకృష్ణులకో । శిలమునెక్కొన నిన్నుభక్తి నీ
భవమున కట్టులేనిడఁగ । భారమువాయునటన్న నీయెడ
న్ననవవహావికాసముగ । నంబడనొండెడవారలుండ మా
యనమతి యేమనంగనగు । నమ్మదయానతి కావ్యకన్యకా.

క. ఆలంకారిక శాస్త్ర వి
శాలీకృతికృతి యజస్ర । శంభు సమర్చా
లోల మనస్కుఁడు విద్యా
కూలంకషుఁ డుద్భట కవి । కూటస్థుఁడుగాన్ 8

ఉ. ఆమునివంశమందుదయ । మందెగు నాధ్యుఁడు రామలింగసం
జ్ఞా మహనీయుఁ డాగమ వి । శారదుఁడై శషడక్షరీ జప
శ్రీ మితకిల్బిషుండతని । సాధ్వియనందగెఁ బేరమాంబ యు
ట్లామికు సంభవించిరి మ । హానియమంబులకున్నిలుంబుగన్.

క. ఘనమతి యఘోరపతి నా
జనించె నదిరాజుఁడతఁడు । సకల కళలకున్
ఖనియనఁ దీర్థంబులు
ము న్ముట్టం గొలిచి శివుని । ముదితునిఁ జేసెన్. 10

చ. అతనికి బుచ్చమాంబయను । నయ్యె సతీగుణజన్మభూమివి
శ్రుతమతి జాయగా శ్రుతము । రూపము పేర్మిమిడియొక్క
చాయగా। నతి సుఖవృత్తి ధర్మమున । నర్థమునం బొర
పాటులేక యూ। జతమెలఁగంగ వారలకుఁ । జయ్యన ను
ద్భవమంద రాత్మజుల్. 11

క. వీరేశ లింగమనఁగా
ధీరుఁడొకఁడు నాగలింగ । ధీమన్మణి యొం
డారాధ్య చరణసరసిజు
లారచిత మహాతపస్కు । లభవపరాత్ముల్. 12

క. వారలలో నవరజుఁడతి
భూరిగుణుఁడు నాగలింగ । బుధుఁడలరెను వా

ణీ రమణీ హీరమణీ
వారరవా భాసివదన । భాగుండగుచున్ 13

తే. చదువుట యెఱుంగరట విచ । క్షణుఁడగుటయు
యఖిలు లెఱుఁగుదురట యింక । సరయ నాఁడు
జపతపంబులు సేసిన । జాడమంత్ర
సిద్ధుఁడని మాత్రమని రల । బుద్ధిమంతు. 14

క. లీలాశీల కలాదుల
కాలయమ్మె వీరలక్ష్మి । మాంబికయనఁగా
నా లలితాత్మునకుం బ్రియు
రాలయ్యె న్బుద్ధిమంతు । రాలధిసేనన్. 15

తే. అతిథులకుఁ బెట్టుచో నామె । యన్నపూర్ణ
ఫవు నెడఁ బెక్కు నడవడిఁ । దన్విలక్ష్మి
నోముచిచ్చిన యపుడెల్ల । నారివాణి
యొట్లు సృష్టించెనో కాని । యింతి నజుఁడు. 16

క. శ్రీరంజిల్లఁగఁ బతిసే
వారతిఁ దోఁ గొల్వఁబడెను । భవుని నెనరుతో
నా రామ సోమనాథున
ఘోరపతి న్వీరభద్రుఁ । గొడుకులఁ గనియెన్. 17

ఆ. అక్కుమార రత్న । హారంబున రహించు
మధ్యముండు దార । మణియపోలెఁ
దాతఁబోలు మూల । భూతుఁబోలును గాద
టన్నఁ బోలుధాత । నన్ననసదె. 18

మ. అతిలోకప్రమదావహోన్నతి సము ద్యద్వీరమాహేశ్వర
వ్రతదీక్షాపరుఁడై యఘోరపతియా రాధించెఁ బంచాక్షరీ
శతరుద్రీయ ముఖంబుల న్భవని రా సంబాత్మ నర్థించి శా
శ్వతు సర్వేశు ధ్రువస్సదానుభవసంభావ్యస్వభావానీపతిన్. 19

మ. రతిశిక్షించు విలాససంపదల వా గ్గామామణిం గెల్చు స
త్ప్రతిభం బాగను బ్రాభవంబున శివం దర్శించు శ్రీ దేవినా
తతకాంతిన్సరిలేరొరు ల్తన కునా ధన్యాత్మ జ్వాలాంబయ
న్నతియయ్యెన్సతియయ్యె ఘోరపతికి న్సర్వార్చనాసిద్ధిగాన్.

క. పతిమాట కడుగు దాటదు
వ్రతమెడలఁగ నీదు భవుని భావించు మదిన్
సతియనఁగ నిదియపో మ్మని
సతులుం బతులాత్మ మెచ్చ సాధ్వీసుపథమై. 21

మాలిని.

నగవరసమధైర్యు న్నాగమల్లేశ్వరాఖ్యు
న్నగరభవగభీరు న్నాగలింగాఖ్య సూరి
న్జగదభినుతభావు న్రామలింగాభిధాను
న్నగువ సుతులఁ గాంచె న్మల్లమాంబం దనూజన్. 22

తే. అందఱును వర్ణనీయులె యగుదురైనఁ
బ్రకృత మనుసరణీయంబు ప్రకటసత్వ
మహిమ భేదంబు వారిలో మధ్యమునకు
ముగురు మూర్తులలో మధ్య మునకు లేద. 23

శా. ఆధీమన్మణి నాగలింగ సమభి ఖ్యాతుండు చిన్నప్పయా
యాధాత్రీతల మెల్లఁ దిగ్గితగ నా యావిద్యలెల్లం గురు

స్వాధీనుండయి యభ్యసించి విబుధ । వ్రాతంబులో మేటియై
బోధించె న్నిగమాగమమ్ములు గుణా । బ్ధు ల్శిష్యులిం
పొందఁగన్. 24

ఆ. ఆమహాత్మునకు ను । మామహేశారాధ్య
తనయ విదితవినయ । వినుత చరిత
లింగమాంబయనఁగ । మంగళాంగి ద్వితీయ
యయ్యె గుణగణములఁ । నద్వితీయ. 25

క. జననుత పాతివ్రత్యం
బనువ్రతులఁ బ్రోపుశివన । మారాధనమున్
వినయమ్మతిథి సమర్చన
మను నాచారములు లింగ । మాంబిక సొమ్ముల్. 26

క. ఆయెల నాగసహాయము
గాయతమతిగాంచె సుతుల । గార్హస్థ్యంబుం
గేయముగ నడపెనెందున
పాయముఁ జొఱనీక శివుఁడు । పాలింపంగన్. 27

సీ. వాదమ్మునర్చినా । ప్రతివాది దుర్గ జ
మ్ములు భయమున దుర్గ । ములకు వాఱు
జదివింపఁజొచ్చినా । ఛాత్రశుకమ్ములు
భాగవతప్రౌఢిఁ । బలుకనేర్చుఁ
గావ్యంబు వ్రాసినా । కవిరాజహంసమ్ము
లానందమునఁనోల । లాడజొచ్చు
ధర్మమ్ముఁదెలిపినా । దుర్మతివృషభమ్ము
లవశమ్ములగుచుఁ గ । ట్టువడియుండు

గీ. సార! వ్యాకరణాదిశా । స్త్రార్థ వేది
సంతతార్చిత శర్వప్ర । సాదమోది
విబుధమాత్రుండె నిష్ఠుర । వినుతభేది
ధన్యతము నాగలింగాఖ్య । తత్త్వవాది. 28

క. ఆ పండిత సత్తముని మ
హోపాధ్యాయాది బిరుద । యోగప్రథితుం
బాప విదూరుం గొలిచెద
నీపొత్తం బప్పనముగ । నిచ్చి ప్రపత్తిన్. 29

~ షష్ఠ్యంతములు. ~

క. ఏవంవిధ గుణరత్నా మ
హా వారి నిధానమునకు । నంచిత శైవ
శ్రీ వీరవ్రత విధి సం
భావిత భవ భావనా వి । భావ్యాత్మునకున్. 30

క. విదితాత్మ జ్ఞానునకు
న్మదినొండాన్వయ శశాఙ్క । మూర్తికి సుగుణా
స్పద శిష్యప్రవరునకు
న్ముదితునకు న్నాగలింగ । బుధమాన్యునకున్. 31

క. అస్మయ మానసునకు నతి
విస్మయకర సాహితీ ప్ర । వీణత్వ యశో
విస్మారిత రాజకునకు
నస్మద్గురు సత్తమునకు । నతి మహితునకున్. 32

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన మధురావిజయం
బను కంపావనీంద్ర చరిత్రంబునం గంగాదేవి సంస్కృత

రచనా చాతురీ పరిపాటీ ప్రారంభ ధోరణికి నాంధ్రంబున
సత్కృతి యొట్టిదనిన. 33

తే. అజునకు స్త్రీ పుంసము సృజింప నాత్మఁదోచు
మాతృకా రూపమున గరి మంబుగూర్చు
చిత్ప్రకాశాత్మకులనల శివుల మేలి
బుద్ధిఁ బ్రాపింతు బోధ సం పత్తి వెలయ. 1

క. చెంతం జేరినవారల
చింతాతంతువులఁ ద్రెంచి సిరులఁగురియుసా
సంతానకంబు మాకు
దంతావల వదనుఁడభయ దానము సేయున్. 2

తే. తమ్ములకుఁ గూర్చు కవులయా స్యమ్ములనెడు
పంజరమ్ముల శారికా త్వమున నంద
గించి చైతన్య వార్ధిఁ బొం గించునట్టి
యమలిన సరస్వతీదేవి నాశ్రయింతు. 3

క. అసదృశ సార్వజ్ఞ్యనవ
వ్యసనునిఁ గొనియాడుదుం గ్రి యాశక్తిగుహున్
లసమాన సర్వమంగళ
నసమాంబకుఁడ పరుఁడసఁగ నగువిబుధమణిన్. 4

తే. పద్య నిర్మాణ విద్యకుఁ బ్రథమ పదము
పృథివిఁ బ్రాచేతసుం డన బ్రథితమైన
మౌని తిలకంబు సరసుల మానసముల
సుప్రసాదంబు చొప్పడఁ జూచుఁగాత. 5

తే. వ్యాస వాఙ్మయమం దిక్కు । వంశ మంచ
పోలెఁ బ్రతిపర్వమందు నా । పూర్ణమగుచు
సహృదయాహ్లాదకరసప్ర । సార మబ్బు
దాన నానని కవిత కం । దమ్ము గలదె. 6

సీ. కవులెల్లఁ గాఁగొనఁగా । కాళిదాసుని దాసు
లతని యర్థములతో । సంపద మంటు
భారవి భారతి । వసులావళిం బోలి
యొత్తడి సౌరభ్య । మొత్తించు
వాణి మీటిన వీణ । క్వాణంబ కాకొను
ల్భావింతురే భట్ట । బాణు భాణి
నమృత సంపత్తుల । నాచమించిన వంటి
వాక్స్ఫూర్తి విధిసతి । వలపుటన్
తే. మనస మెననికి నిడవుక । స్వామృత కవి
యీవి ప్రమానుల పూఁదేనె । తెల బంగుసలు
పుసుకు దోడుకల భవభూతి । నుడి సుఖమయ
మమృతమును బోయు బుధుల క । ర్ణములయందు. 7

ఉ. తిక్క కవీంద్రుసూర్య హిమ । దీధితికౌముదిపట్టు లాసతో
నక్కవులచ్చకోరముల । యాదృతిఁగొందుఁగ స్తోత్రగారిపెం
పెక్కిన పాండితిం దెలుపు । చెంతయుడెబ్బదినాల్గు నిత్త్రము
త్నెకొన్నియున్న కైతస్పృహ । చేయుతఁ గోనిమఁడా
దరింపఁడే. 8

తే. వ్యాస సంవాదమునఁ బూని । భారతము
కథనుఁజూపించె నాటక । కైతవమున

సవని గంగాధరాఖ్య మ । హాకవీంద్రుఁ
డతనిఁ గొనియాడవలదె కా । వ్యములయందు 9

తే. ఎవనిమహిత ప్రసాద సం । స్తవముతోడ
మమ్ముఁబోటుల సర్వ వి । త్త్వమ్ము జెనసె
జయముఁ గాంచెదుఁగాత శా । శ్వతముగాఁగ
విశ్వనాథాభిధాన క । వీశ్వరుండు. 10

సీ. సర్వమ్ము నెఱిఁగెదో । ననుమనంతయుఁ గృతి
సగు దుర్దనముసున్న । మిట్లు కలచి
పతికి నూహయులేని । సతివోలె సద్గోష
యయ్యుఁ జూచింపదే । యగుణవాణి
మంచిఁ జోనాడినే । మకుదోసముఁ గుకవి
వనిమాలి విడివే । పగోను గాక
మహహరించిన కావ్య । మది యెంత మెప్పించు
మఱసించు నెన్నాళ్ళు । మాయమగును

తే. చతురమగు సర్థమొకట సో । శబ్దమొకట
భావమొకచోట రసమొక । భాటఁబాయు
నన్నియునుఁ జెల్మిఁగొక్కెడ । నందియున్న
గ్రంథము లభింప దధిక భా । గ్యమునగాని 11

చ. కలదిలఁ దార్కికులు ల్తఱచు । కామము శాబ్దికులుండవచ్చు సా
ర లలిత వాక్సుధారస క । రండములౌ కవులంత కానరా
రలఘుయశంబొసంగుఁబర । మార్థముఁ గూర్చుదొసంగఁజుం
చునిచ్చలుమనకింబ్రబోధమిడు । సత్కవిసూక్తియొకండొ కాన
ర్పదే. 12

ఉ. పండితులార సత్కవుల । వాణి వినం బ్రతిమాల నేల యొ
క్కండె తెనుఁగొల్పు నేయఖలుఁ । గమ్మని పూవులఁ దేనెలానఁగా
రించని తాన నాదు మధు । రా విజయంబను కంప భూతలా
ఖ పలు సచ్చరిత్రమునఁ । గర్ణములందనిఁయుంపు డీరలున్. 13

సీ. కోఁడల నలమంచు । కొండచిల్వల శేషుఁ
డమరుల హరివోలె । నాది నృపులఁ
దేజస్వి రవి కన్న । స్థిరుఁడు మేరువు కన్న
వారిధి కన్న గం । భీర భావుఁ
డని వివేకము మంత్రి । యని విల్లు బలమని
తన కేల తోఁడని । తలఁచు వాఁడు
శ్రీదుఁడు సమవర్తి । జిష్ణువు భువనేశుఁ
డన నిలసురమూర్తి । యైన వాఁడు

తే. తరుణ హిమధాము కన్న శ్రీ । తలుఁడు నత స
మస్త సామన్త మస్తక । న్యస్త శాస
నుండు హరిహర రాజాను । జుండు కలఁడు
బుక్కరాజ సమాఖ్య భూ । భువన విభుఁడు. 14

మ. అవకుంఠ ద్రిప్తువాహినీశమథన । వ్యాపార పారీణమే
భవిభూభృత్తగు జేయు తెచ్చిన యశో । భారంబులార్యావళిం
జెవికి న్మౌక్తిక కుండలమ్ము లెదకు । న్శ్రీచందనా లేపము
ల్నవకర్పూరములాననంబునకునై । లాలించె నశ్రాంతమున్.

శా. వైరిప్రాణస మీరణాహరణ దు । ర్వారక్రమంబైన యే
ధీరోత్తంసు భుజంగమైన యసికీ । ర్తింగాంచుకంబూడ్చె వి

స్ఫారంబై యదెసద్గుణోల్లసితమా । ధాత్రండభాండంబునిం
డారంగ ష్వదుకూలచోలమునగా । థస్ఫూర్తిని గ్వ్యక్షథగాన్.

సీ. రమ రతుణోన్నిద్రుఁ । బ్రాపించితలపడ
యోగనిద్రాజడు । నొక్కనాఁడు
కలిఘుర్మ సంక్లుప్త । మిలధర్మతరువు దా
నాంబుసేకంబున । నంకురించెఁ
శాదపీఠోద్ఘర్ష । పనితమాళులు స్రుపు
ల్కడల జయ స్తంభ । కలనఁగాంచి
రలప్రతాపాగ్ని హే । తులముట్టి కోద్దెల్ప
మార్తురకీర్తుల । మలిసమూహ్హ

తే. లచుల గతిజైత్ర యాత్రల । కట్టవెట్ట
దవుడు మొగిళ్ళులఁదెచ్చి బం । ధించి రసఁగ
నజిరములయందుఁ బొలుపొందు । విజయగజము
లార? బుక్కావనీంద్రు మ । హావిభవము 17

ఉ. ఆక్షితి పాలుదక్షిణాశ । యంబుకృపాణముఁదాల్చునంకనై
పక్షరమాళివేణికలఁ । బట్టెడు శిక్షమెలంగెనంచు సం
ధుక్షిత సాహస ప్రకృతి । దుర్వ్రదిలేశ్వర కేశపాశము
ల్దక్షిణమై గ్రహించెడు న । దక్షిణపాణియుమచ్చరంబునన్

ఉ. ఆధనదుండు దేవవిభుఁ । డైనను లెక్కకురారనంగ దు
ర్యోధన ముఖ్యులెంత యన । నొప్పసిరి న్విలసిల్లునల్లభూ
మీధవుయాత్రలందురగ । మృష్టరజంబవిమృష్టమాచుసం
జ్ఞాధవునాత్మరాహువనుఁ । సందియముంగలిగించునిచ్చలున్

క. విజయ సమార్జిత వైభవుఁ
డజితుండగు వానికి విభు । ధారాఢ్యంబౌ
విజయాహ్వయ నగరము శత
యజనున కమరావతి గతి । నలవడి యుండున్. 20

తే. దేవలోకంబుఁ జుట్టి యు । దీర్ఘమైన
స్వర్ధునిం బురుడించు మ । చ్చరమునఁ బలెఁ
బరిఖ పోపున నొప్పు న । ప్పురము చుట్టుఁ
దవిలి ప్రవహించుఁ దుంగభ । ద్రా స్రవంతి. 21

వ. మఱియుఁ జెన్నెసయు నన్నగరీకుమారి ఘుడమి పడఁతి పొక్కిలి వలెఁ జక్కనై నదియు దీవలు వాఱు కలిమికలికి కెలసంబుల కాలవాలంబన జెలువారు నదియు నవధగిరి నధిగమించు నదియునగు నప్రంబుచే నలంకృతంబయి, సౌనాసీర బాణాసనంబు నాహ్వానించు నంచితానంత రత్నకాంతుల రత్నసాను సానువుల మాదిరి నాకసంబు నాకగొను గోపురంబులకుఁ బ్రాపై, వికస్వర నాగకేసర కర్ణికా రాశోక చంపక రసాలాది సాలభసాల సంచార ప్రాంచితంబు లగుట వసంతు నంతిపురంపు సొంపు నింపు పవనంబుల నపవారితంబై, కప్పురపుటనంటి తోటల బాటలఁ బవ్వళించిన కస్తూరికా మృగంబుల వలన గంధిలంబులై మానసభవు మహాదుర్గస్థానంబులుం బోని, కేలీ శైలంబులఁ గరంబితంబై, మానికపు మెట్టుల కట్టుబడి బిట్టలరి కమ్మని తమ్మిపూల మొమ్మల కిమ్ములయి కలహంస కులాకులంబులగు విలాస కాసార పరంపరలచే

భాసురంబై, అశేష శేష తురాషాట్ప్రధాన రాజధానీ నిర్మాణ సమగ్రలక్షణములగు కీర్తి స్ఫూర్తులనందగు శారదనీరద గౌరంబులైన ప్రాసాదంబుల ప్రసాదంబుల నేధమానోత్సేధమై, ఎసక మెసఁగు తీవఁబోండ్ల మైదీవల విలాసంబుల కానాచంబగు వనవాటిక యని దక్షిణదిశా సరోజ దృశా కీలితంబగు ఫాలతలంబునందలి లలాటికయనియు ద్విజరాజ సముల్లాసంబుఁ గల్పింప నిత్యత్వంబుఁ జేకొన్న రాకానిశీథినియనియు గంధర్వ గణ సన్నిధానంబున దీపించు నవీన సురనగరి యనియు భుజంగసంఘములకుఁ దావలంబగు భూతేశ్వరు మౌళిస్థలి యనియు సుమనస్సంచయ సంచరణ ప్రచురంబైన సువర్ణగిరి మేఖలయనియు, యదృష్టాతిశయముల లీలయో, సకలశ్రీల శాలయో, సర్వరత్నంబుల సాలయో, పున్నెంపు మున్నీటి వేలయో, యనియు వర్ణించుచు నాశిష్టాగ్రో పాధ్యవసాయాది మూలధనులగు కవివరుల కొరలునాడు నుత్ప్రేక్షా లతికల కంద రానిదియై మిన్నంది స్వభావ సుందరియై యుండు.

అచ్చటి రమ్యంబులగు హర్మ్యంబుల కొనలయందు నడుచు మార్తాండ బింబంబు చూచువారల మదికి సువర్ణ కలశ భ్రాంతి సంతరించు. మఱియు నచ్చటి విశాలములగు చంద్రశాలల నాడుకొను ముగ్ధమృగశాబకాక్షులు ముత్తియపుఁ బంతియనుకొని మాటిమాటికి శశిబింబంబు నవలంబించి విడుతురు. ఇంక నచ్చోటఁ బ్రతిధ్వనించు సంగీతక మృదంగంబుల భంగు లేకాలంబు శిఖండులఁ దాండవింపఁ

జేయకుండవు. ఇంతియ కాక యయ్యెడఁ బద్మరాగ శిలా
చ్ఛురితంబులగు ప్రదేశంబులు, తమ వెంబడిఁ దిరుగాడు
వారివాహంబులకు సాంధ్యత్వం బెప్పుడు సంపాదింపకుం
డవు సరిగదా! సాయం సమయముల యందు మాత్రము
లోపలి దీపముల చూపునకో పని భయమున వెలి వాఁగు
చీకటి మూకలసఁ బ్రాకల్యంబు వహించి బాలమార్గంబుల
నుద్గమించు ధూప ధూమంపు బారుల నవ్వానికి నైల్యంబు
తోడి బలు పోసంగుటయు చిత్రంబు. ఆ పురి వాపికల మణి
సోపానంబుల సంచరించు జక్కవ లొక్క మాఁటి విరహం
బెఱుంగని సుఖంబుఁ గనుట రాత్రులకు క్షణ దానామంబు
సార్థకమయ్యె. ఆ యూరి వారిజాక్షుల ముఖాంభోజ
ముల లావణ్య ద్రవిణము తనకు లభింపమి లజ్జితుఁడగు
చంద్రుని యంతరము మనోవ్యథచేఁ గమరినట్లు కలంక
మను పేర నిప్పటికిఁ గాన వచ్చుచునే యున్నది? అసల
యపు మీననయనల తపోణాంతఃకరణాంధం కరణమ్ము
లగు దృక్కోణమ్ముల నూతనగాని పంచ బాణుండు తన
ప్రాచీన సూనశరంబుల నూనుతలఁ(పు) నుజ్జగించెను. అంకము
లగు సందెల మొరపంబులకు డెందము లానందముఁ
జెంద నందలి మంద యానల సుందరగమనంబు ననుక
రించుకొన నెంచియో యంచ లెడబడక నుంచి నేసికొను
తిరుగుచుండును. అప్పటి భేదనంబునఁ జటులాలకలు వలగ్న
సాదృశ్య వాంఛా విమతంబగు సంబరంబుఁ బయోధరో
త్సేధంబుల నిరోధించుచుందురు. కాఠిన్య కౌటిల్య ప్ర

కార్శ్యంబులు మాత్ర మచ్చటి మచ్చెకంటుల కుచ
కచోదర ప్రదేశంబుల యందు పాదుకొని యుండి స్థాన
బలంబున నెవరికిఁ దీర్పరాని వయ్యె, ననేక ధన దాశ్రితయగు
సంపదలకు నెచ్చో భూనగరి నధిష్ఠించిన విభూపాలుండు
నైన నలకాపురమునైనాఁడు దలపోయని సౌఖ్యంబు
ననుభవించుచుండె. 22

తే. ఆపురంబునఁ బురుహూతుఁ । డమరనగర
మందువలె ననవద్య ప । రాక్రముండు
బుక్క భూమీశ్వరుండు పెం । పెక్కనుండి
లీల భువినవిఁబోలెఁ బా । లించుచుండె. 23

తే. ఆ ప్రజనములకభ్యుద । యంబొసంగు
భూమిచేతఁ బ్రభూతమా । నీతిచేత
మహిమల నావిర్భవించిన । మనువటంచు
మానవావళి తలఁచె న । మ్మనుజవిభుని. 24

తే. సకల పురుషార్థములయందు । సముఁడయైన
ధర్మమును మెచ్చెఁ బురుష స । త్తముఁడతండు
మూఁడుగోనములలో నాది । పూరుషుండు
సత్త్వము బహూకరించిన । చాయఁబోయి. 25

క. శ్రేయోవాప్తి సముత్సుకుఁ
డాయతి ఘనుఁడతఁడు సొమ్ము । లనఁడలఁచెనుమా
నాయకుపాదుక మాళికిఁ
జేయికి దానంబుసూక్తి । చెవికినటంచున్. 26

ఆ. మలయ వింధ్యనగము । లలరోహణాంతాద్రు
లావరించియున్న । యవనిలోని
యధిపులెల్లఁ గంపి । తాహితప్రాణులై
నతని చరణసీమ । నతులఁ గారె. 27

ఉ. ఇష్టుల కిష్టపూర్తిగ న । నిష్టులు నష్టముఁ జెందఁ దుష్టిమై
శిష్టులు నల్లసిల్ల నవ । శిష్టుల కర్మఫలంబు సేకుఱన్
గష్టము వాసిభూసతి సు । ఖంబొసఁగంగుల ధర్మముంచనా
విష్టమనస్కుఁడై యనుభ । వించె నృపాలుఁ డపారభోగముల్.

క. హారికిం గమలాలయ శం
కరునకుఁ బార్వతియుఁబోలె । ఘనుఁ డాపృథివీ
వరునకు దేవాయియనం
బరగు పరమసాధ్వి దేవి । పదమున వెలయున్ 28

తే. తారలిశర లుదార లెం । దఱు కలిగిన
నా నిశాపతి రోహిణి । నట్లు తవిలి
వసుమతీపతి యలదేవి । ప్రతిభ మెచ్చి
భావమిడిసేసె బహుమాన । పాత్రముగను. 30

శా. ఆకర్ణాట జనేక్షణ క్షణవిధుం । డా రాజమార్తాండుఁ డ
ట్లా కల్యాణి మనంబెఱింగి కొలువ । న్హర్షించి సౌఖ్యంబులా
యాకాలంబుల నాదరింపుచు సమ । ర్థాంబై నతింబొప్పసు
శ్రీకంబవ్విజయాపురంబధివసిం । చెం బూర్ణచేతస్కుఁడై.

తే. ప్రథమసృష్టి జగత్త్రియో । ద్భవ నిదాన
మైన విధి తేజముం దాల్చు । ననువున నల

బుక్కభూపాలుసతి గర్భ । మును వహించె
వంశమెల్లెడ లల్లి ని । ర్భరముగాఁగ. 32

తే. అల్ల శశిబింబమున వాన । రాంతమందు
రహిత రాజీవమైన శా । రద సదివలె
శరవిపాండురమైన యా । స్యమునఁ జిక్కి
రత్నభూషా వియుక్తయా । రాణివాలిచె. 33

తే. గర్భతలమున నలరారు । నర్భకునకు
నేలఁ బాలించు శీలంబు । నేర్ప నొక్కొ
మృత్తికా స్వాదమందలి । మేలి చవుల
నభిల షించెను పార్థివు । నతివ మిన్న. 34

క. సుతుఁ డీ నృపతికిఁ బొడమెడు
నతి లోక భుజాపదానుఁ । డని సతతంబున్
నుత వీర రసాత్మకమగు
క్షితి పతి సతి దా హృదంబ । చెప్పక చెప్పెన్. 35

ఆ. సుదతి సవిధగతయు । సుల భావగాహయా
దుంగ భద్ర మెచ్చు । ద్రోవఁ బోక
తలఁచె నాత్మ సైన్య । దంతి దంతురితయా
తామ్ర పర్ణిలోనఁ । దాన మాడ. 36

మ. అల సత్వంబున నంత సంవిచరమా । ణైణార్భకం బొక్క తా
చల పర్యంతముఁ బోవ నోపద సము । త్సాహంబు దీపించున
ట్లల మీనేక్షణ యాక్రమించు మదితో । నాఖేట రాగంబున
న్నలయత్క్ష్మాధర ఖేటకూటతటుల । న్మాద్యన్మృగేంద్రంబులన్.

తే. దైత్య నాథుల నడగింపఁ । దలఁచి మున్ను
పౌరుషము నాదరింపని । పరమ పురుషు
కపట నటనము లాలించి । కలికి మిన్న
మదిఁ దలంచెను వాని వా । మనుని గాఁగ. 38

చ. పృథివి రథంబు సారథి వి।రించనుఁ డశ్వములాగమంబులం
బుధదోనపాపరాగోనయ।ముంబిగియించిన మేరుభూధరం
బ ధనువు శౌరి శాత శర।మై తనకబ్బిన మూఁడు పట్లైతే
విధమని కాల్చె నంచు నలి । వేణినగెంబురవైరిచేతకున్.

తే. ఉవిద యంతంతఁ గార్శ్యమ్ము । నుజ్జగించు
నంగములచేత ముగ్ధాల । సాక్షమైన
మోముచేత వళిత్రయ । ముక్తమైన
నడుముచేత నృపాలు నా । నంద వెట్టె. 40

తే. తరుణి సౌభాగ్య గంధేభ । దాన రేఖ
యైన నవరోమరాజ దా । నలరె లోన
దాఁగి యున్నట్టి తేజోని । ధానమునకుఁ
బైనఁ గాపున్న కాలస । ర్పం బనంగ. 41

క. శ్యామాయితముల మొగములఁ
దామరసేక్షణ కుచ ద్వ । యము జయించె
నోమ్మముల నీలోత్పలముల
నామము గొనిన కోక యుగికి । నాసోయుగముఁ. 42

తే. మహిత జలగర్భయగు మేఘ । మాలవోలె
విధృత చంద్రాంతరాల యా । వేలవోలె

లీనమణి మధ్యయగు శుక్తి । రేఖవోలె
నలరు సతి గుర్విణిం జూచి । యతఁడువొంగె. 43

క. పరపరితాపహరుఁడు దాఁ
బురోహితోక్తి ప్రసక్తిఁ । బూర్ణాంతరుఁడై
నరపతి తగుతఱిఁ బొనరిఁచెఁ
బుధహర్షాను విభూతితోడఁ । బుంసవనాదుల్. 44

సీ. అంతఁ బ్రశస్తమై । నట్టి వాసరమున
జ్యోతిర్విదులు మిన్ను । సూచుచుండ
గ్రహపంచకం బుచ్చ । రాశిగతంబుగా
సమలగ్న పుష్కరాం । శమ్మునందు
నల మహాసేను మ । హాదేవుసతివోలె
నందనుం గనె నర । నాథుపత్ని
పొంగిన దుగ్ధాబ్ధి । పూరంబులం బోలు
నాశూరు కీర్తి మ । హా జలములఁ

తే. గడుగఁబడువాని వలెకడ । ల్కలి మిఁగాంచె
వాని వశమున వర్తించు । వసుధ నెఱిఁగి
దరమునవొ తత్పరాగంబు । చారిఁబోక
కల్పసుమగంధి లంబయి । గాలివీచె. 45

తే. అప్పుడు దక్షిణ దేశంబు । లందుఁగూడ
నధ్వరములందు హవ్యంబు । లమరుకెంచి
లలిఁ బ్రదక్షిణ తార్చిః క । లాపుఁడగుచు
హర్షమున నాడినట్లుండె । హవ్యవహుఁడు. 46

క. మందారాదిద్రుమము లం
మంద నిజయశః పతాక । మూయించునో యా
సంకసుఁడని సంధికినై
ముందుగ సుమచయములిచ్చి । పుచ్చెమొగిళులఁ 47

వ. అంత నజిరముల యందలి విజయ గజేంద్రంబు లుద్భిన్న గండస్రుతదానధారంబులై స్వవిపక్షంబులగు మృగేంద్రంబుల మృగయాత్రల నిమ్మహీపసుంజు సంహరించు నను హర్షాతిశయంబుననో, మిన్నుముట్ట గర్జించుటయు నచ్చోటఁ దలయెత్తి యిమ్మహాపురుషు నుపవాహ్యత్వమ్మొనసి మొనలేనికీర్తి సంపాదింపఁ గలమను తలపోతనో, చటులములగు ఖురపుటముల నేల మట్టవియ నుల్లేఖించు వాహంబుల యౌత్సుక్యంబుతోఁ నెల్లెడలఁ బాఱి చారణ చాటువాద ప్రసారితంబును మంగళ తూర్యనాద ప్రస్తావితంబును, పౌరజన ప్రహర్ష సంపాదితంబునగు కోలాహలం బను పాలవెల్లిం దేలి యమృతాయమానయై శ్రావక శ్రోతృజనంబుల నవలంబించి దోలా విహారం బనుభవించుచు నక్కుంతల భూకాంతు శ్రవణాంతికంబుఁ జేరి సుఖాయమానయగుఁ గుమారజననవార్తకు నీయ రాని యర్థం బా విషయంబున లేకుండెఁ గౌతూహలం బా భూతలేంద్రు నాత్మ ప్రదానంబునఁ గూడ సంజాత సాహసు నొనరించె నప్పు డప్పుడమిఱేని యాన విశృంఖలలై సరిపడనివారి పడతులు బందీ భవిష్యత్తురుపక్ష్మ పుష్కరాక్షీ నివహంబుల కవకాశమిడ నన్నట్లు కడు

వడిఁ గారాగారంబుల నుండి వెడలిరి. అనంతర మమ్మహీజాని స్నాతానులిప్తుండును, ధౌత దుకూల ధారియు, భూరిద్రవిణ వితరణ సమారాధిత క్షమాదేవుండును, తనయాననావలోకన మనోరథా పరిప్లవమానాసమాన హర్షోత్కర్షుండునై, పురోహితునితో నంతఃపుర ప్రవేశం బాచరించి, యాభ్యంతర దీపప్రభల నడుగునఁ బడవైచి కుంకుమపుఁ బొడిజల్లిన వడువున మాటిమాటికి నెల్లెడల నల్లుకొను గౌరములగు తేజోఽంకూరంబుల నరిష్టంబు నావరించువానిఁ, బల్లవ పాటలంబగు పాణిద్వితయంబుఁ బిడికిలింతలచేత నరాతీందిరా కేశపాశాకర్షణం బభ్యసించు చున్నట్లున్నవాని, నాలక్ష్య రేఖామయ శంఖచక్ర ఛత్రారవింద ధ్వజమీన చిహ్నంబులై, సుజాత పార్ష్ణి భాగంబులగు పాదంబులఁ బవడంపురంగు హంగునఁ గనుంగొనఁ దగు నంగుళుల వహించువానిఁ గలికాలంబునఁ గూడ నిదియొక యసురాంతకు నవతారాంతరంబని వివరింపఁ జలింపని సిరిమొఱయు జలద రేఖయుం బోని శ్రీవత్స ముద్ర వత్సంబున ధరించువాని, సమోన్నత నాసికకిరుగెలఁకుల విచ్చిన తామర రేకులంబోలి నిడుపులగు కనుల కలిమి ప్రతిబింబించిన తొలుక మెసఁగు ముగ్ధస్మితాంకంబగు మొగంబున సంపన్నత్వంబు వివరించువాని శరత్కాల కృశయగు శైవలిని తరంగంబున లగ్నంబగు కలహంస శాబకంబుం బలె క్షామశరీరయష్టియగు నద్దేవి యుత్సంగమున సంగతుండగు వాని నక్కుమారుఁ డిల

కించి త్తదవ్యాజ సౌందర్యంబు సంభావించు భాగ
ధేయంబు చిరకాలంబునకు లభించెనని ముహూర్త
మాత్రము నిష్పందాక్షి పక్ష్ముండయ్యెను. అంత నంత
రాయమగు నానంద బాష్పోదయోపరోధమ్మున నంతర
మ్మున నిబిడీకృతమగు హర్షావేశంబునఁ బ్రణున్నములై
నట్లా భూనాథు మేనఁబులకప్రరోహమ్ము లుద్భిన్నంబు
లయ్యె, నట్లు ప్రతీతమ్మగు వాసరమ్మున నన్నరేంద్ర
కుమారుండు పురోహితునిచే సంపాదితమ్ములగు జాత
కర్మాది సంస్కారమ్ముల సమిద్ధతేజుండై మంత్ర ప్రణీ
తమ్మగు మఖానలంబుం బురుడించె. 48

తే. ఎల్లపగతుల నాజి ని । య్యేకవీరుఁ
డోర్చి కంపింపఁజేయు న । ముద్ధతినను
దనవినిశ్చయమున దీర్ఘ । దర్శి జేఁడు
పట్టికిం బేరువెట్టెఁ గం । పనుఁడటంచు. 49

క. ఆనృపతి యాప్తధాత్రుల
నానిసువుం బెనిచెఁ బ్రీతి । నాహుతులన్వై
శ్వానరుని యజ్వవోలెం
బానల సస్యంబు నఁబు । వాహుఁడువోలెన్ 50

ఉ. ఆడటనక్కుమారుఁడున । వాభ్యుదితుండగుచంద్రుఁబోలిస
మ్మోదమపాదుగాఁ బెరిగి । పూర్వచిరార్థిత తన్మనోరథల్
దాదుల తోడ నేర్చినష । లత్పద మంథర వాగ్గతంబు ల
త్యాదరవృత్తిఁగాంచివిని । యానరనాథుఁడుచెందెనిర్వృతిన్.

శా. ఆలక్ష్యాంకురదంతదంతకమనీయం బాత్తసౌగంధ్యమా
బాలోత్తంసుని యాననంబు రుచినా స్వాదించుచున్మేదినీ
పాలుం డింద్రియపాళిమేలి తృషఁ దీర్పంజాలడయ్యెన్న గ
త్యాలోకాంచిత నూతనోద్య దరవింద ప్రాపిహాంస స్థితిన్.

తే. హారములు చందనములు క ర్పూర భరము
లల్లయమృతాంశు నంశుచ యములుఁ గూడి
యినుని యొడలికి నేనాఁడు నీయనట్టి
సౌఖ్యమును పుత్రగాత్ర సం స్పర్శ మొసఁగె. 53

తే. కృతకలారావ కాంచన కింకిణీ కుఁ
డై గృహాంతరమందుఁ బా రాడు తనయుఁ
గాంచి తలిదండ్రు లమృత సా గరమునందు
మగ్నులైనట్లు లెనసి ర మంద సుఖము. 54

క. జననాథు పత్ని యొగిఁ గం
పన సంగమనామములం గు మారులఁ గాంచెన్
వనరాశి వీచి రేఖిక
మును సురమణి పారిజాత ములఁ గనినఁ గతిన్. 55

క. ఇనతనయుఁ డతఁడు దినదిన
మునఁ బెనుపు వహించెఁ జంద్ర ముఁడు జోడుగ స
య్యాన జులతో నానందం
బునఁ గనుఁగొనఁ దవులు జనుల పున్నెంబులతోన్. 56

తే. మూఁడు కన్నులతో శూలి పోల్కిఁ జెడని
శక్తులన్నింటితో నీతి చాతుఁ ద్రిపురు

షాగ్ధములతో భవము భంగి । నతిశయించె
ముగురు కొమరులతో బుక్క । భూవిభుండు. 57

మ. ఉపనీతుండయి రాజసూతి తతితో । నుద్వేల విద్యావలి
న్నిపుణత్వమ్ము వహించెఁ దాన గురుసాన్ని । ధ్యమ్ము
నన్నేర్చెఁ జా । ప పృషత్కాసి గదాది శస్త్రములఁ బా ।
స్వద్గండనీత్యాది త । న్నృపశాస్త్రంబులఁ బాటవం
బెనసె ని । ర్నిద్రప్రచారంబునన్. 58

ఉ. సత్యమ పల్కు భూరిబల । శాలి ధనుర్ధర పుంగవుండు సం
స్తుత్య హయాధిరోహణుఁడు । శుద్ధకృపాణకలా ప్రవీణుఁ డీ
పత్యభిజాత వర్ధనుఁడు । బాపురె యైక్యముఁ గన్న యుప్పృథా
పత్యచయమ్మటంచు నొక । వాక్యముగా ననియెం జనమ్ములన్.

తే. మదన సమద ద్విరద మాడు । మడువు పుడమి
పడఁతి ప్రేముడి తీవ వె । ల్వడిన పూల
గుత్తి కాంతేక్షణ చకోర । కుముద బంధు
వైన తారుణ్యమొగివాని । నాక్రమించె. 60

తే. మలసి మంచెడలించు నా । మని బలమున
దినకరుఁడు తీవ్రకరుఁడైన । తీరున నొగి
బాల్యమును నిరసించి యా । వనముఁ బెనయు
విభుని మైదీవ యొప్పారు । విప్పుఁ గాంచె 61

తే. వాఁడు పర్వతకందరా । వాసతలము
లాత్మ సంగ్రహణానుగ్ర । హార్థులైన

కరులు వెట్టిన యరివోని । గతివిలాస
ముల ధరించెను భూమ శే । ముషిఁ దలంచి. 62

క. పంబిన గర్వంబునఁ శా
దంబున మహాజయ పతాకఁ । దన్నక యున్నం
డం బెనయువాని చరణ త
లంబున మీనాంక మేల । లక్షిత మయ్యెన్. 63

ఉ. స్థూలశిలా నరా లమల । శోభనమూర్తి సువర్ణ మేఖలా
కీలితమౌ కటిస్థలము । గేరె లసన్నవ ధాతు పట్టికా
శాలి మహాంజనాచల వి । శాల నితంబ తలంబు నప్పుడు
త్తాలములైన భావినుల । తాల్ములడంచెడుకోర్కులంతగాన్.

తే. విక్రమంబున కోడి ని । ర్విణ్ణములగు
మృగపతుల యప్పనంబున । మేల్మిఁ గన్న
వృత్త తనుమధ్యత వహించె । నత్తరుణుఁడు
మేని యందముపై నది । మేల్మి సూపె. 65

తే. ఉల్లసిల్లెడు వాని పే । రురము లలిఁగ
వాటమనవాటమై మద । వతుల సమద
కుంభి కుంభానుకారియౌ । కుచయుగంబు
వెలిఁబడక యత్తమిల్లెను । వెరవు తోడ. 66

తే. దీప్ర రక్తాంగుళికము ప । ఱు ప్రకోష్ఠ
మంస మాంసల మతి పరి । ఘాకార
మై మనోహర మైన య । య్యతుల తేజు
జానువుల నంటు కైదోయి । జనము మెచ్చె. 67

సీ. అంతరంగమువాసి । యంక రేఖకచుట్టఁ
బంబిన శీతాంశు । బింబమైన
నుపమానముగు సు ద । నోదితశ్మశ్రుస
శ్రీకమాతన్ముఖా । మృతకరునకు
నప్రతి హతమౌని । జప్రచారమునాఁగు
శ్రుతులపైఁ బొడమిన । నోషమనఁగఁ
బూచిన తామర । పూసరులంగేరు
కన్నులకడల రా । గమురహించె

తే. తుంగ మాయతియుతము బం । ధుర మనల్ప
ణంబునగునాస నిశ్శృంఖ । లంబులగుచుఁ
బాఱునేత్రము లొండొంటిఁ । జేఱకుండ
ననుచు నర్గళమనన య్యె । ననిరి కవులు. 68

క. సాంద్రాను రాగరంజిత
చంద్రముఖీ హృదయపద్మ । సంశ్రితమన భూ
మీంద్రసుతు హల్లకాంచిత
యంద్రశిరోరుహచయంబు । రుచికమునుంచెఁ. 69

తే. పడసె నున్నతిమై ప్రతా । పంబుతోడ
యమలినంబయ్యెఁ గన్గవ । యసముతోడ
గ్రీవగుణతతి తోడఁ బ । రీతయయ్యె
నాశయముధ్వనితోడ మ । హత్వమొనసె. 70

సీ. వర్షాగమము రత్న । భరితమౌ జలనిధి
నంచితా పగలతో । నించునట్లు

జనపతి యుదిత యౌ । వను నందనుం గూర్చి
నంద్య రాజన్య క । న్యకలతోడ
శక్రున కాశచి । శార్ఙ్గికి నిందిర
శంభు మూర్తికి గిరి । జాత వోలె
నతనికి దేవేరి । యననయ్యె గంగ యు
నంగ రాజ కన్యక । జగము మెచ్చ

తే. నానృపతి సూతి యౌనయ । నాభిరామ
మైన సుందరితోఁ గూడ । ననుభవించె
నోలి నన్యోన్య హార్ద ర । సోత్తరంబు
దివ్య సుఖమని ప్రమోసె భూ । దివిజకోటి. 71

క. మిక్కిలి వినీతుఁడే యగు
నక్కుశునకు నరాతి మథన । మం దెలియింపన్
బుక్క విభుఁడర్థరంజిత
మొక్కతలకి న్వాఙ్మయంబు । నుపదేశించెన్. 72

తే. యౌవన విజృంభితంబగు । నాతమంబు
జనము లుపదేశ భవము ప్ర । జ్ఞా ప్రకాశ
మెసపి పోఁగొట్టఁ జాలెద । రనయ మట్లు
గాన నా సూక్తి యిది తండ్రి । పూని వినుము. 73

తే. గురుని యుపదేశమనఁ జెప్పు । దురు విబుధులు
రత్న కుండల మొండక । ర్కశ మటంచు
నైల్య మెఱుఁగని నూత్నాంజ । నం బటంచుఁ
దాప మొడలికి నిడని స । త్స్నప మటంచు. 74

తే. అనయముం గ్రమ్మ మదమునఁ గనులు మూసి
రజము పైకెక్క స్తంభని ర్బద్ధ వృత్తు
లై మలినములు గజము లెట్లట్ల హీన
మతులు గానరు నియంత చోదితము సతము. 75

చ. స్ఫుటితమదాంధకారము ప్రబోధసుధాంశుని మాటు
వుచ్చు నప్పటి నడురేయి మానస భవ్రమదద్విప
వైజయంతి సంకట దశ దేహధారులకుఁ గాదనరానిది
యౌవనం బెవం డటఁ జననేర్చు వక్రత యహంకృతి
శాఠ్యము లేక యక్కటా! 76

తే. దయ యనుజలంబుఁ ద్రావెడు దారుణోష్మ
మల యహంకృతి తరువున కంకురంబు
తమమునకు మూలమౌ ప్రదోషము తరుణిమ
చొప్పడినఁ గన్నుఁ దిన్నగాఁ జూడనీదు. 77

ఉ. యౌవన మంకురించిన నయాగమపుం గ్రమముం
దలంపకే కావరమెచ్చి సంపదధికార మదోద్ధతుఁ
డైన రాజు నెంతే వడిఁ దామసకుండద యుండుని వోలె
తుఱుంపఁ జేయు నా నావిధమౌ మహాపద యనారత
ము న్వ్యసనానుబంధమై. 78

ఉ. కామిత సాహసాచరణ గాఢధురంధర లంగజాత మా
యామయ భృత్యశస్త్రిక లనర్థపరంపర లున్మదాంధచే
తోమృగబంధవాగురలు దోషమయాంకురకుంజభూములా
భామలు బుద్ధిమంతులగు వారలు వారల విశ్వసింతురే. 79

తే. అక్షయంబగు బలము మ । హార్హరత్న
భాసురమ్ములు సొమ్ములు । పంటచేలు
నాలుబిడ్డలు నిన్నియు । నేల? తండ్రి!
మొదలితోఁగూడ జూదరి । యొరులధనము. 80

క. జీవిత సందేహాకరం
బౌవేట వినోదబుద్ధి । నఫలమగుట సం
సేవింపఁ దగునె దుర్మద
భూవర గజములకువారి । పోయిదిపుడమిన్. 81

చ. అసయము నిండు జవ్వనపు । నాప్తి మదించి విశిష్టభూతి
యం । త్రణమునఁ ద్రోవఁ దప్పి మది । రారసమానుట
మూఁడు దోసముల్ । తనరు మహాజ్వరంబునను । దయ్యా
ము పట్టిన వానిఁ బాము ము । ట్టిన గతికాదె యన్నడ
న । డి న్నది మెచ్చెదరే విచక్షణుల్. 82

తే. గోష పరుషాక్షరముగ వా । క్రుచ్చు తేఁడు
మంచిసేసియుఁ బ్రజకు స । మ్మతుఁడు కాఁడు
జలము గురియుచు నున్న భీ । షణుఁడ కాఁడె
పిడుగు వడునట్లు కడు నుఱి । మెడు ఘనుండు. 83

తే. ఎవఁడు తన సంపదల కెల్ల । నిల్లనంగ
నమరు రాష్ట్రంబుఁ గఠిన దం । డమున నలఁచు
నట్టి దుర్మతి తానెక్కి । నట్టి చెట్టు
కొమ్మ నఱుకఁ గుఠారంబుఁ । గొనెడు నతఁడ. 84

ఆ. ధర్మసాధనములు । ధనములు దుర్బుద్ధి
యొవఁ డపాత్రములకు । నిడు మదమున

నతఁడు సవనయోగ్య మైన హవ్యముఁ జితా
వేశ్మ వహ్నిఁ బొలి వేయుఁ జువ్వె. 85

తే. ఆహతాంగము లైశ్వర్య దేహ యుక్త
ములు ననందగు వ్యసనము లలఁచి యాడ
నలసులు తమోభిభూత ని జౌజులగుచు
నెదిరికి నుపేక్షణీయు ల య్యెదరు సారిది. 86

ఉ. ప్రోత గుణానుషక్తి నుప భోగ మొనర్చుటచేతఁ గాక భా
గ్యాతిశయంబునం దమకు నబ్బిన పువ్వులదండఁ ద్రెంచు నా
క్రోతులు వోలెఁ బున్నములకు న్ఫలమైన మహావిభూతిఁ జే
సేత నడంత్రు దుర్మద వశీకృత చిత్తులు చాపలంబునన్.87

వ. పుత్రా! ఇయ్యది గతానుగతికంబగు లోక వృత్తంబు నీ
యట్టి ప్రాజ్ఞులు తాన పరిపూతయు గురూపదేశంబునఁ బరి
పూతతరయు వ్యసనానుబంధ నిరాసంబునఁ బరిపూత
తమయు నగు ప్రతిభతోఁ బరికించి మంచిపను లొనరించి
పేరుఁ బెంపు సంపాదింపఁ జాలుదురు కాన నాయీ యుప
దేశంబుఁ జిత్తంబున నిలిపి ధైర్యంబున బుద్ధిమంతుండవగు
నీగుణములచే నిబద్ధయై స్వభావ చంచలయగు పద్మాలయ
యేనాటికిఁ దొలఁగని నిలుకడ నెనయు నట్లాచరించు
కొనుము. తండ్రీ! క్రమానుగతులై పనులు సేయుచు
మచ్చరంబులేక జవ సత్వంబులు కలిగి వైరి స్వాంతంబుల
సంతాపింపఁ జేయు జగతీపతు లస్మదనుశాసనంబున నిర
స్తమదులై యిపుడు నిన్నుపచరించుచున్నారుగదా!
కుమారా! ఉత్తుంగ తురంగ తరంగసంగతంబులు,

మత్తద్విప మహాద్విప పరిష్కృతాంత రంబులు నత్యు
గ్రాయుధగ్రాహ నిబిడితంబులు. జహులములగు బహు జల
ధులు నిన్నెల్లప్పుడు సేవించుకొను చున్నవియు. ఆయావిధ
ముల నుజ్జృంభిత భూరి పౌరుషుండవు నసహాయ శూరుండ
వునగు నీవు నశేష జగదుపద్రవ కరంబులగు భూధరం
బులపై గోషణుండగు వృషభుడు శాతంబగు శతారంబునం
బలెఁ బరుల యెడఁ బరాక్రమం బుపయోగింప నర్హుండవు
కావునఁ దుండీర మండలం బధిగమించి యఖండితోద్యమ
పరుండవై రణోన్ముఖులగు జంప ప్రముఖుల నిర్జించి నిధి
పతివోలె ననువర్తిత రాజప్రజుండవై యలకాపురిఁ బోలెఁ
గాంచీపురి ననుశాసింపుము. ఆటవిక సేనాటోపంబు
నివారించుచు ననివార్యుండవై నడచు నీకుఁ దురుష్క
నిష్కాసనము దుష్కరము కానేరదు. వెంట వెంట
నంటి కొను కొనకొన్న తిమ్మరగ నున్న దవానలుండు
తరు ప్రకాండంబు నిర్దహింపకుండునే? దక్షిణ దేశముల
నాక్రమించి యున్న వీనిచే రాక్షస రాజ దుర్నయము పరి
పాలింపఁ బడుచున్నది నీవును ముల్లోకముల యెడరు లడఁ
పఁజాలు నిర్మలమగు రామ భూమిక నీవ ధరించెదుగాత!
మని కురిసిన వారిదంబు చందంబున నన్నరేశ్వరుం డూర
కుండుటయు గుణవంతులలో వెనుకంజ యిడని యక్క
లోద్వహుండు గురూపదేశప్రజంబు శిరసావహించి నమ
స్కరించి పూజించెను. తరువాత తన యొడలినుండి తీయ

బడిన యమూల్యములగు సొమ్ములతోఁ దండ్రిచేత నలం
కృతుండైన యమ్మండలాఖండల కుమారుండు మఱు
నాఁడు చైత్రయాత్రోత్సవము నిశ్చయించి సంతోసముతో
నంతఃపురంబుఁ బ్రవేశించె.

తే. అంతఁగాఁ బోవు భూభార ॥ హరణము రగ
నాథునకుఁ దెల్పఁ బోవుచు ॥ న్నాఁడనంగ
గాఢ రంహస్కమగు రథ ॥ గమన మొప్ప
వాసరేశుఁడు పాతాళ ॥ వసతి కేగె. 89

శా. ఆరాట్ప్రాతి యనంతరంబ తగ సం ॥ ధ్యాకార్యముం దీర్చి తా
నారాజన్యుల కుత్సవంబుఁ బలెగు ॥ ర్వాజ్ఞ న్నివేదించి వీ
రాగాత్యున్మథనోత్సుకాత్ములగు న ॥ య్యాత్మజ్ఞులం బంచి స
త్యారంభుండుసుఖించెనంతిపురిజా ॥ యాంశోభనాశంసలన్.

శా. శ్రీనారాయణభట్టసంజ్ఞిత మహా ॥ శ్రీశ్రీనివాసాభిధే
యానూనార్థవిచక్షణాధిగత వి ॥ ద్యాతంత్ర తత్త్వార్థసం
ధాన ప్రస్తుత మానసాబ్జసుమ తా ॥ త్పర్యస్థిరాతంద్ర కా
శీ నాథాభిధ బంభర ప్రవర శే ॥ షీభూత భావాశ్రయా. 91

క. స్తుతబాదరాయణాసూ
త్రితమీమాంసాటవీద్వ ॥ దీక్షితసువ్యా
కృతనీలకంఠభాష్యా
తతపదవీచరణవిరచి ॥ తవ్యాసపథా. 92

మాలిని.

భరిత నియమముఖ్యా । ధ్యానయోగాను యుజ్య
ద్గురుతర మహిమాఢ్యాఽ । ఘోరనాథాభిధాంచ
ద్ధరసమధిగతజ్ఞ్వా । లాంబికానామభాస్వ
త్స్ఫురసరి దుదర శ్రీ । శుక్తి ముక్తాయమానా 93

గద్య.

ఇది శ్రీమదుమా మహేశ్వర చరణ నళిన నిత్య సేవాసమా
సాది తానవద్య కవితాయోగ హృద్య మహితాత్రేయ
గోత్ర పవిత్ర హనుమత్సుధీతనయ విదితనయ లక్ష్మాంబ
బాగర్భశుక్తి ముక్తాఫలాయమాన వేంకట
కవీంద్రాత్మజత్వానూన హనూమాంబా
శమీగర్భ హావిర్భుజాయమాన శ్రీదేవీ
సేవ్యమాన రాఘవ నారాయణాభి
ధాన ప్రణీతంబైన
మధురావిజయమను
శ్రీ వీరకంపరాయ చరిత్రము నందుఁ
బ్రథమాశ్వాసము.

ఓం

శ్రీపరమేశ్వరాయనమః

శ్రీ మధురా విజయము

ద్వితీయాశ్వాసము

గౌరీ సమ గుణ గణ
యోగశ్రీ లింగమాంబి । కోర్జితసేవా
రాగార్జిత సుఖపుణ్యా
లీగణనాతీత నాగ । లింగ వినేతా. 1

వ. అవధరింపు మనంతరం బాగంగాదేవి రచన తెలుంగు రంగుగా 2

క. వనభవ వనజీవనదుఁడు
దిననాయకుఁ డఖిలలోక । దీపకుఁ డుదయం
బెనయుటయుఁ జమూపతులకు
జనపతిసుతుఁ డాజ్ఞయిచ్చె । సైన్యముఁ గూర్పన్. 3

సీ. మందరసంఘట్ట । ముం దలంచిపయోధి
మండలం బతిసంభ్ర । మంబునొంద
కల్పాంత సంరబ్ధ । కాళీశడమరుడా
మరరవ మనిమింటి । వారలు విబుల
శతకోటి కోటి ని । స్వనమని భూధరం
బులు గుహాస్యముల వా । పోవుచుండ
వెంటనంటు పరేత । విభు సన్నహనమని
భయవిద్రుతాన్యభూ । పతులుగలఁగఁ

తే. చకితమీలిత నయనుఁడై । సర్పరాజు
చెవుడు గ్రుడ్డియునొకసారి । చెందువాని
చందమెఱుఁగంగ దిక్కులు । సంచలింపఁ
గోణహతిమ్రోఁసెను రణప్ర । యాణభేరి. 4

సీ. కఱు విశంకటకటా । ఘాటగలన్మద
ఝరము లనేకము । లక్కరటిఘటలు
వాయు రయంబునఁ । బాఱు సైన్యాబ్ధి త
రంగముల ననా తు । రంగమములు
కుంతాసి కర్పణ । కోదండ పాణులు
శూరులు నైకదే । శ్యులు పదాతు
లాయుధా ఘూర్ణము । లాబద్ధ పరికర
ములు విఘాతక్షమ । ములు రథములు

తే. నాత్త కుథములు బద్ధప । ల్యాణకములు
భర్మ నిర్మిత వర్మ సం । వర్మితాంగు

లలఘు రథ సారథి సమేత । ములుగఁ బొంత
నమునఁ దద్బల మెల్ల స । న్నద్ధ మయ్యె. 5

క. సుత్రామ తుల్యులగు నృప
పుత్రకు లనువైన వేష । ములు దాలిచి త
ద్గోత్రేశు రాక వేచరి
యాత్రాకుతుకమునఁ దోరణా । భ్యర్ణమునన్. 6

సీ. సేనా నదీ సర । సిజముతో గొడుగుల
ననవకాశం బయ్యె । నాకసంబు
ప్రస్థాన శారదా । రంభంబునం బొల్చెఁ
బ్రభు చామరాళి మ । రాళ లీల
మకుట మణిప్రభా । మంజరుల్ రంజించె
రవికాంతి కౌరస । రక్తి నెప్పు
డధిక ధ్వజాకీర్ణ । మగు బాట నడిపించె
నల పతంగ శతాంగ । మనుచుఁ డెట్లొ

తే. తురగ హేషా రవంబుల । తోడఁబుట్టి
ద్విరద బృంహితముల నుప । బృంహితమగు
మేలి కోలాహలం బొందు । మిన్నుముట్టెఁ
దూర్య నాద వివేకంబు । తోచకుండ. 7

ఆ. అంత సమయవేత్త । యగు మహీపతి పురో
హితులతో ముహూర్త । మెఱిఁగి నడువ
భావి జయరమాత్మ । పరిరంభముం దెల్పె
నదరిపడి యవామ । మగుభుజంబు. 8

తే. అంతట నథర్వవాదులై నట్టిద్విజులు
సంస్కృత హవిర్భరంబుల జ్వలనునట్ల
జయమహాశీ రవముల నుజ్జ్వలుని సేయఁ
దోరణాంతికమున కేగి భూరమణుఁడు. 9

సీ. తన వేగమునకుఁ జాలని భూమి భాగంబుఁ
గడు విస్తరింపఁ జేసెడు ననంగ
నొకసారి మాత్ర మొంబుదధి లంఘించి గ
ర్వితుఁడైన హనుమ నవ్వెడు ననంగ
హరిదశ్వ హయుల ఖేచరతా మదంబున
కెడయాక యిదె యడంచెడు ననంగ
నెదుట నిల్చిన విజయేందిర కతిభక్తిఁ
జెలసి నమస్కరించెడు ననంగ

తే. పనిత ఖుర ఘట్టనము ఫేన పాండు హేష
మవని ధూలిస్థలీ రచితాంబరంబు
గతి నిరోధ వినమితోన్నమిత ముఖంబు
నై యచటఁ గట్టియున్న హయంబుఁ గనియె. 10

వ. మఱియు నిజగమన వేగంబున నధఃకరింపఁ బడిన జంభారి తురంగమంబను భ్రాంతిఁ గలిగించు మణికుట్టిమ లగ్నంబగు ప్రతిబింబంబు నాక్రమించుచున్నదాని, ముఖలీ నఖలీ నాహియు నచ్ఛపల్య యనచ్ఛదంబు నగుట నొడలితోఁ గూడ గరుడు ననుకరింపఁ గుతూహల పడుచున్నట్లున్నదాని, లోల వాలాగ్రలగ్నంబగుట రంహోరహస్యాభ్యాసనమునకు నంతేవాసిత్వ మధిగమించినట్లున్న గాలిచే

సేవింపఁ బడుచున్నదాని, మూర్తిమంతంబగు నుత్సా
హంబో! ప్రత్యక్షమగు కీర్తి దేవతయో! తార్క్ష్యస
పక్షంబో! చిత్తము తోఁబుట్టువో! వేగంపు మొత్తమో
యని విచక్షణులచే నుత్ప్రేక్షింపఁ బడుదాని నత్తురంగ
పుంగవంబు నెక్కి యక్కుమార మారుండు నిఖిల భూచ
క్రంబు నాత్మహస్తాగ్ర గతంబై నట్లు తలఁచి యచ్చటచ్చట
నసంఖ్యాకంబులగు సైన్యసమూహములచే నాచ్ఛాదింపఁ
బడిన వైశాల్యము గలగృహ బహిర్ద్వారంబు నిర్గమించె
నప్పు డానమ్ర కిరీట తట కీలితములగు నంజలి బంధంబు
లతో హయారూఢులగు నరపతులు నమస్కరించిరి. అందు
నందడి జడియుచు వేత్రహస్తులైన చోళ కేరళ పాండ్యా
దులు పాదచారులై జయజయ శబ్ద ముఖర ముఖులైరి.
అభ్రమాలలు శుభ్రములగు నంభోబిందువుల నచలము
పయి వర్షించు నట్లు పౌరపురంధ్రు లాచార లాజ లతనిపైఁ
గురిసిరి. అంత వీరకుంజరుండగు నక్కంప భూనిలింప పతి
వైరి భూపతుల మానసములు కంపింప మేఘమాలఁ
గొంపోవు తూర్పుగాలి వోలె నమ్మహాసేన నడిపించు
కొనుచు, మలయాచల ముద్రితమగు దిక్కున వెడలెను.
మాటిమాటికి నెగయు బరాగముల వలన భూభారము
కొంత తగ్గుటయుఁ బృతనా భారమును ఫణిపతి యతికష్ట
ముగా నిర్వహింపఁ గలిగె నప్పు డయ్యవనీక్షోద సందో
హము వైరిభూరమణుల ప్రతాపాదిత్య కీర్తిచంద్రుల నొక్క
పరిఁ గబళింపఁ దలంచి యుపరాగమయ్యె నెల్లదిక్కుల

శతధా ప్రరోహించుచున్న కంపభూనిలింపపతి కీర్తిలతికకు
నవక మొసంగఁ జల్లిన కరీష నికరంబన నరయ్యుఁ గాబోవు
యుద్ధమున నమరత్వముం దాల్పఁబోవు వీరులు తన్ను
ఛేదింతురను వెఱపునం బోలు శూరున కభయ మొసఁగి
యడ్డపడిన యవనిక యయ్యును, దఱచుగ నిదితన్నుఁ జెఱ
చునని యూహించి గంధసింధురంబుల మదధారాసిరా
ముఖంబుల మాటివేయ బెండడి యయ్యుఁ, సహస్రకిరణ కిరణ
గ్రాసంబున మిక్కిలి నంతస్తంబయినది వోలెఁ జతుస్సాగర
జలంబుల నవగాహన మొనర్చియుఁ గరేణుకర శీకర రేణు
వులకుఁ గరకాకార చాతురి నారోపించియు, వేషధారి
మాదిరి కోడసీకుహర రంగంబున నాడి యాడి పిమ్మట
సేనాగజేంద్రముల కర్ణతాలానిలముల నాహతమయ్యు,
సప్తస్రోతస్స్రుత ధారా దుర్దినములచే నివారితమయ్యు,
మేదినీతల మెల్లఁ దురంగ ఖుర కుద్దాల దళితమైనను
మందున కైన నెచ్చోటఁ గానరాక యడఁగి నంతఁ
గల్పాంత సంభిన్న సప్తాంభోనిధి సన్నిభంబు నుత్తాల
కోలాహలంబునగు నబ్బలంబు చలంబునఁ జెలంగి క్రమం
బున నడువఁ దొడంగె నత్తఱిఁ దమ్మిపూఁదోటల విహ
రించి తుంగభద్రా కల్లోలంబుల నుయ్యెల లూఁగి యూఁగి
యనుకూల మారుతమ్ము వెంటనంటి నడిపింపఁ గర్ణాట
విషయ మతిక్రమించి యయిదాఱు దినములలోఁ గంట
కానన పట్టణమున కేగి యచ్చటఁ గొన్ని వాసరంబులఁ
గడపి పుచ్చి, కాలజ్ఞుండగు నమ్మహాబలుండు చంపభూ

పాలు నెదిరింప నుపక్రమించి, వాని కీర్తితోఁ గూడఁ బాలేటి నీటికి తన సేనల వలన కలిగిన ధరాపరాగంబునఁ గాలుష్యంబు సంపాదించి సగుణ మారుతా ధూత ద్రుమంబగు విరించి నగరోపకంఠంబున సేనా నివేశంబుఁ గల్పించి మొన గట్టిసేసికొని ఘనీకృత హిమానీకంబగు హేమంతము భాస్కరుం బోలె ద్రవిడాధిపతి నాక్రమించిన నాతండును సన్నద్ధుండుగాఁ జాతురంగంబుతోఁ జాతురంగంబు యథాక్రమంబున, సంవర్త మారుతాధూత సముద్ర ద్వయముం బోలెఁ దలపడినఁ బోరు ఘోరంబయ్యె నంత.

క. వీరవర సింహనాద వి
హారంబులు దుస్సహంబు । లగుటయు నాశా
వారణములు విరచిత ఫీ
ట్కారములై మూర్ఛమునిగెఁ । గలఁగి పలుమఱున్. 12

శా. ధానుష్క ప్రవిముక్త శాత శరము । ల్గాకె స్సమిద్దేవతా
నూనాపాంగ విలాస భాసురత న । న్యోన్యంబు నత్యాకున
స్సేనోద్ధూత మహారజ స్తమమున । స్వీరాస్త్ర సంఘట్టనో
త్థానంబు ల్చెలసెన్ స్ఫులింగములత । త్తద్యోత జాతద్యుతిన్.

స్రగ్ధర.

రక్తోత్సిక్త ప్రపీర ప్రసర దసిలతా । ప్రస్ఫుర న్మృత్యు జిహ్వా
శక్తి ప్రచ్ఛిన్న సేనాజన వదనము ల । బ్జ ప్రకాశంబులై త
ద్రక్త స్రోతోవహాళి భ్రమ నెలకొలుప । స్సంగదుత్తుంగ భంగా
భు క్తింబొల్గాడు భూభృద్భుజముల భుజగీ । బుద్ధిగృధ్రంబులానెన్

మ. అచలాకారములౌ కరీంద్రకరహా । ర్మ్యాగ్రంబులందుండి రా
త్రిచరస్త్రీచయముల్ప్రమత్కృతిగఁ బొం । దెన్ రక్తమాంసంబు
లన్ । నిచితార్యస్త్రులు కుంభికుంభములపై । నిద్రించి సౌరాం
గనా । కుచకుంభంబుల యందుఁ దత్తృణమ మే । ల్కొలంది
రందంబుగన్. 15

క. అంతట బాహు బలోన్నతి
మంతులు కంపావనీంద్రు । మాన్యభటులు వి
క్రాంతులయి వెంటనంటినఁ
దాంతంబగు ద్రవిడ బలము । తడబడి వాఱెన్. 16

వ. అందుఁ గొంద ఱెగసి యెగసి పఱుఁగిడుచు భయమున నాయుధంబులు జాఱవిడిచిరి, మఱికొందఱు తలఁచుగా నీఁకఁ బ్రథన వ్యాపారములం జొఱమని యొట్టు వెట్టికొనిరి, యింకఁ గొందఱు చచ్చినట్లు నేలంబడియుండి, నక్కలు ముట్ట వచ్చిన భయమున లేచి దిక్కుఱుంగక పేరెము దీయుచుఁ గర్ణాట వీరులకు నవ్వుఁ బుట్టించిరి, వేఱఁ గొందఱు విక్షేపింప నెత్తిన చర్మ ఫలకములఁ బ్లవకల్పనము సేసికొని మృగతృష్ణా తరంగిణుల నీఁత్త యీఁదఁ జొచ్చిరి, పాపమితరులు కొందఱు పసుగిడుచుఁ దమనీడలఁ జూచి వైరివీరులని తలఁచి వెఱచి వ్రేలుఁగఱచి నమస్కరించిరి. అంత నయ్యురినగరంబు శిబిరంబు బొనర్చుకొని కంపభూనిలింప నాథుండు ద్విషదాశ్రితంబగు రాజగంభీరంబను గిరి దుర్గంబు నవరోధించుటయుఁ దద్దుందుభి ప్రతిధ్వాన ముఖరములగు గందరాముఖములచే నది భయపడి యమంద్రముగ నాక్రందించి

యుభయము వేడి ప్రహారాభిముఖాఘాతములగు బతాకా
పాణి పల్లవములచే నారాజ కంఠీరవు నాహోహణార్థ మా
హ్వానించినట్లుండె న. అప్పు డుభయసైన్యములకు పత
దుత్పత దస్త్రాంశుజ్వలితోర్ధ్వ నభస్థలంబగు నాయోధ
నంబు ప్రవర్తిల్లె. ప్రాకారమునుండి బాణపాతితములై
తాళఫలములవోలె రాలుచున్న వీరవరుల తలలు చూప
అను జన్యరమా కేళికందుక భ్రాంతి సంతరించె. దుర్గముచే
నాతర దానార్థము పంపఁబడిన దూతలవోలె యంత్ర
విచ్యుతములగు ఉాలా నృపాలు పాలఁబడియె. ధనుర్ధర
ముక్తశరనికరజ్వాలనజ్వలితోర్ధ్వాగార వారంబగు నగ్గిరి
వరంబు కర్త్రాల ఫుంగవు విజయా రాత్రిక శిరసావహించి
నట్లుండెను. కుంతాయుధములచే నిచ్చెనలఁ గల్పించు
కొని ప్రాకార శృంగాగ్రంబుల కెగఁబ్రాకిన వీరవాహిని
యక్కొండ యెల్లనిండి విక్రమించె, నిట్లా దుర్గంబెల్ల
నుద్భటభట సింహనాద గలిత భ్రూణ గార్భిణంబును,
నిహతాస్ర నదీమజ్జజ్జనతాశాస్య జీవితంబును ఘననారాచ
సంఘట్టన కారణ వైశ్వానర పచ్యమాన నైకవిధ జీవ
లోక త్రోపమిత కృతాంత మహానస శాలంబు నలబ్ధనిర్గ
మంబునై యుపక్రమితం బయ్యెనంత. 17

క. అతి కోపనుఁడగు చంప
క్షితిపతి నిజగృహము నుండి । శీఘ్రము ఖడ్గా
న్వితుఁడై వెలువడ వల్మీ
క తటి జిహ్వాలము భుజ । గము వెడలు గతిన్. 18

తే. నేను నేనని వీరు ల । నేకు లనికిఁ
దారసిల్లంగఁ గంప భూ । ధవుఁడు గిట్టి
చంపభూపాలు నెదిరించె । సామజంబు
ముట్ట లంఘించు మృగరాజ । పోతమనఁగ. 19

క. ఉచిత స్థానకు లసిధరు
లచలాత్ములు నానిఖుంచి । తార్థాంగులునై
యచలాకృతి వారుండిరి
విచిత్రతర చిత్రఫలక । విన్యస్తులనన్. 20

తే. చాపుకత్త్యా విభక్త శ । రీరు లగుచు
సారిది మండల గతులతోఁ । జుట్టివచ్చు
వారి సౌష్ఠవమెల్ల న । స్వాప్నులు గని
మెచ్చుకొని రాత్మఁదమ యని । మేషవృత్తి. 21

తే. కంపరాజాసి పుత్రిక । చంపరాజ
బింబకలితాంతరాళమై । డంబుఁ గాంచె
నప్సరస యిచ్చమెచ్చు నా । యకునిఁ గనఁగ
నంచితముగ నంతర్వర్తి । యైన మాద్రి. 22

తే. అంత నాతని ఖడ్గప్ర । హార మెట్లో
వంచనా ప్రౌఢిఁ దప్పించి । వసుమతీశుఁ
డసిముఖంబున నన్యుల । కందరాని
యర్చ లిప్పించె సురపతి । కతిథిఁ జేసి. 23

శా. ఈరీతిం దురమందుఁ జంప నృపతి । న్హింసించి కాంచీపురిన్
శ్రీరంజిల్ల జయప్రశస్తిఁ బితృ శా । స్తిం గూర్చి వర్ణాశ్రమా

చారంబెందునసంకరంబుగనయా । స్థనోన్నంపుఁబెంపారఁదుం
డీరత్నాత్మతల మెల్ల నేలె నతి దా । న్త్రింగంపరాజేశుఁడై. 24

తే. నమితశత్రు బలుం డా ప్త । నందనుండు
ధన్య సుమనో మనఃప్రియ । దాతయైన
వానిఁ జెంది జగంబెల్ల । వసుధ మఱల
నవతరించిన హరియంచు । నాత్మఁ దలఁచె. 25

తే. శక్తియుతుఁడు ఫలోదయ । శాలియుఁ బణ
బంధముఖ గుణములఁ బెంచు । వల నెఱిఁగిన
నిపుణుఁడగు నావిభుఁడు నవ । నీతి భూతి
ననుభవించె నపాయంబు । లపగమింప. 26

తే. ప్రసృత దీధితి యగు వివ । స్వంతుఁ బోలి
ప్రహిత చార గణుండగు । ప్రభువరునకు
మిత్రమండలములయం ద । మిత్రమండ
లముల యందును లేద య । లక్షితంబు. 27

చ. మృదువుగ రాజు తత్కర ప । రిగ్రహణం బొనరింప సంతసం
బొదవి ధరిత్రి సస్యనిచ । యోన్నతయై పులకించెనో యనం
గదలక దార్ఢ్యశాలి కట । కప్రియ మూర్జిత దానభోగ మా
దదమలదోస్థలిన్నిలిచి । తావిడిచెం బ్రథమాస్పదాదృతిన్.

మ. ధరణీశు ల్గజదాన పంకిలముఁద । ద్వారస్థలి న్భూషణ
స్ఫుర దాఘట్టన జాత రేణుతతి సం । శోషింపఁగాఁ జేయుచున్
బరభావంబుఁదొలంగిధాతలిపిమా । పన్నూత్న భాగ్యప్రదా-
క్షరముల్వ్రాయఁదదంఘ్రిపీఠినిడిర । వ్రాతంబుశీర్షంబులన్.

తే. అనుదినంబును సమయంబు నరయు నృపుల
కలకలంబునఁ జామర గ్రాహిణీద్య
నలయ రింఖణ రవమున వంది పఠిత
రాజ బిరుదావళులు విన రాక యుండె. 39

సు. చతురాక్రాంతి కలా మనోహర సరస్వత్యంఘ్రి మంజీర శిం
జిత భాస్వత్కవివాక్సుధారసముల న్సేవించి రాగిల్లు నా
పతి కీర్తి న్లలితాంగన ల్గమకస ద్భంగీ తరంగీ కృతో
చ్ఛ్రితవీణాలసమాన పాణులయి వాసింబాడి రాసంగడున్.

తే. ఉచిత తాలము సముదంచి తోరు విభ్ర
మంబు చారు చమత్కృత మంజిమంబు
ముఖరసోజ్జ్వలమగు నంతి పురఁపు సతుల
చతుర నర్తన మీక్షించె వితత యశుఁడు. 32

క. హత శార్దూలకము పరి
క్షత మహిషము మృదిత కృష్ణ సారకము నిషూ
దిత సూకర మాసాదిత
మతంగజము సేసెఁ బెక్కు మాఱులు వనమున్. 33

తే. పరిమళించు హిమాంబు సంపన్న చామ
రానిలంబులు నవచంద నాంచిత తను
లతలు మృగదృశలు శశాంక వతులు నిశలు
మహిపతికిఁ గూర్ప గ్రీష్మ మూష్మలము వచ్చెఁ. 34

ఆ. పగళులయ్యె వికచ పాటల గంధి లా
నిలములు జలకేలి నిరత యావ

తములు రజని దీర్ఘ । తాహారంబులు నధి
కస్ఫుర ద్రవి ప్ర । కాశములును. 35

సీ. దైవాత్త దక్షిణా । శా వధూ విరహా తా
ప నివారణార్థమో । భాస్కరుండు
సంతతంబును హిమా । చల శీతలంబైన
త్రోవన నడువఁగాఁ । దొడఁగె నపుడు
పరుషమా తత్ప్రతా । పంబున వసమఱి
నట్లు వేగము వాసె । నశ్వ సమితి
చక్రవాక ద్విజ । సౌఖ్యకరంబు దై
ర్ఘ్యంబుఁ జెందెను వాస । రంబు లోలి

తే. సరస చందన ధరములు । సురుచిరములు
త్రిసర హార ప్రవాహము । ల్తీవఁ బొండ్ల
కుచతటంబులు ఘర్మార్త । కుసుమధన్వి
కుంజరంబునకును ధృతిఁ । గూర్చెఁ గొంత. 36

సీ. జలకేలి కెలయు కుం । తలుల పాలిండ్ల మొ
త్తుల కెదభీతిలి । తొలఁగెనో యనఁ
బ్రతిదినం బంతఃపు । రంబున దీర్ఘికాం
తర సలిలంబులు । తఱుఁగఁ జొచ్చెఁ
జిన్ని చెమ్మటల ను । చ్ఛ్రితములౌ మౌక్తిక
మండనంబుల మంజి । మంబుఁ దాల్చి
నవ శిరీషవతంస । సువదనా వదనమ్ము
లామోద భరము ని । త్యంబు బొసంగె

తే. మఱియు రాత్రిముఖంబుల । మల్లెపూలు
ముడువఁగడు సురభిళములౌ । పూవుఁబోండ్ల
కచభరంబులయందు ము । ఖంబుఁజేర్చ
ధీరవరు నెమ్మనం బవి । తృప్తమయ్యె. 37

ఆ. వరవధూ సహితుఁడు । వసుధాధి నాథుండు
పగటి తాప మెల్లఁ । బాపుకొనియె
నంబుకణనిరంత । రాదర్శితోష్మ సం
స్కృతములైన తుహిన । గృహములందు. 38

ఉ. ఆతతి విచ్చుచున్న నిచు । లాగమమంజరి కాళిఁజామర
వ్రాతముగాధరించి తన । వారిధనంబుఁగరంబొసంగుచుం
జాతక యాచకాచరిత । సంస్తవమై జలదాగమంబు ధా
త్రీతలనాథునిం బరిచ । రించుటకై చనుదెంచెనొయ్యనన్

వ. అటునిటు విహరించు విద్యుదంగనల లలిత లాస్యములకై యమర్చిన హరిన్మణిస్థగిత రంగస్థలంబు లనఁ దగి గర్జిత సంపాదిత పటుమృదంగ రవంబులునై నిబిడముగ నావిర్భవించిన వారిదంబులు స్ఫుటతటిత్తపనీయ గుణోజ్జ్వలంబులును, పృథు పయఃకణమౌక్తికసంభృతంబులును భ్రమర కదంబ సచ్ఛవులు నగుదిశాంగనల కంచులిక లననయ్యె, హరితలోహిత పాండురవర్ణం బగు త్రిదశరాజ శరాసనాకారం బంబరలక్ష్మి ధరించిన మరకతోపల విద్రుమమౌక్తికవిరచితమగు మేఖలవోలెఁ బ్రకాశించె. భూతలమ్మున రుధిరబిందు నిభచ్ఛవియైన హరిగోప పరంపర ఘనఘరట్ట పరస్పర ఘట్టన క్షుర దిరమ్మద వహ్ని

కణావళి ననుకరించె. పటు పురః పవనాధిగత భ్రమంబులై జలదంబులు కరకా కైతవంబున సలిలరాశి లోని యుదకముతోఁ గూడఁ బీల్చిన మౌక్తిక సంహతి నుద్వమించి నట్లుండె నిష్టమగు ఘనాగమంబు నీక్షించి మధుర షడ్జ మనోహరంబులైన సంగీతంబులు వాడుచు, మాటిమాటికిఁ గొండలయందు మండలిత శిఖండంబులగు శిఖండులు తాండవింపఁ దొడంగె. రతిపతి యెదుటఁ బటు తటిద్గణ కోణాహతంబులైన దివ్యపటహంబుల వలె మ్రోయు జలధరంబులు పాంథులచే మహాసాహసంబున నాలకింపఁబడె. కొంతకాలము వనాంతరమ్ములు, దలిత కందలమ్ములు నుచ్ఛ్వస దర్జునమ్ములు, వికస త్కదంబమ్ములు, స్ఫుట కైతకమ్ములు, ముదిత చాతకమ్ములు, సంహృష్ట బర్హిణమ్ములు నయ్యె నాడుచున్న నెమళుల పింఛములచే నలంకృతంబులై నీప వనంబులు వికసింప సుగంధి శిలామద గంధంబుల నొప్పారు కృతక మహీధరంబు లమ్మహారాజు నెమ్మది నెన్నిమారుల కైన నవనవత్వంబు నావహించె. 40

తే. గంధవాహ కరంబుల । ఘనచయంబు
మొగలి పూపొడి పేరటి । బూదెఁ జల్లి
యధిపు వనితల మాన మ । హాగ్రహంబుఁ
బాఱ వెనుదోలె నుఱిమిహుం । ఫడ్రవముల. 41

క. వితతాగురు ధూపిత ఘుం
చిత దంతుర కుంతలా ర । చిత సౌమనస

ద్యుతియుతము సమ్యగమద మా
సుతను సమూహంబు నృపతి । సుఖితు నొనర్చెన్. 42

తే. కైతకాంచిత గిరిమల్లి । కా సుగంధ
బంధుర సమీరణంబులు । ప్రకటరత్న
సౌధతలములు ప్రచలాకి । సమద కూజి
తములు స్మరదీపకము లయ్యె । ధరణి పతికి. 43

క. ప్రతి దినము జేలు ఘన గ
ర్జితముల యువతీ స్వయం ప । రీరంభణ సం
గతి సుఖముల నొసఁగుచు నర
పతి మెచ్చఁగ నర్మసచివ । పదమున నిలిచెన్. 44

తే. అంతఁ దామర పూఁదోట । లరుస మంద
హంగగు మహేంద్ర చాపంబు । దొంగిలించి
నెమళుల మొగంబులకును బీ । గములు వైనఁ
బ్రకటముగ సాగి వచ్చె శా । రద సమయము. 45

తే. తెల్లు పూఁజాలు విదళించి । యుల్లసిల్లి
యురు జపాశోణ నయనము । లుఱిమి చూచి
దీప్ర ఖద్యోత వదనంబుఁ । దెఱచి దుమికె
ఘనఘటల మీఁద శారదా । గమ మృగపతి. 46

చ. హరికినుఁ డిందుఁడుం గనుల । టన్నది నిక్కువమాతఁ డప్పుని
ద్దురఁ బెడబాయగానవియుఁ । దోరఁపుఁ దెల్వివహించెఁగానస
ద్గురు నుపదేశయుక్తి ననుఁ । కూలుర చిత్తముల ట్లగస్త్యుఁడం
బరమునఁ దోప నీరములు । పంకములై వెలసెన్నితచ్ఛవిన్. 47

తే. స్వచ్ఛ శారద నీరద । శాలితంబు
వ్యపగత తటిత్కమై యొప్పె । నంబరంబు
పవడములఁ బాసి నుఱుఁగు తి । ప్పలు పయిఁగొన
డంబెనయు సాగరంబు జ । లంబువోలె. 48

సీ. వర్షాం బుదములచే । పరిభూతమై విని
ర్మలమయ్యె నలచంద్ర । మామమేను
కలహంస నిచయంబు । కలుషతఁ దొఱఁగి శా
ర్యశ్యముఁగొన్న యూపగా । సఖులఁగలిసె
వలిపుంగవాళి రు । చ్యమగు నాసవమాని
పుష్పవతులతోఁడఁ । బొందొసఁగ్రె
గగనరంగస్థలం । బాగినొప్పె నృత్తదీ
పికలతో ఘన యవ । నికలు వోలఁగ

తే. దొరసి శరదంబుజాక్షి కు । తూహలమున
సోయగంబగు తన మోముఁ । జూచుకొనఁగ
నభ్రచయ చోలమెడలించి । యనఘరించెఁ
దళుకు లీను నహర్పతి । దర్పణంబు 49

క. సరసులదరి విహరించెడు
హరిభావిని కాలియంది । యలమొఱపమునన్
స్మరమంగళ తూర్యమునా
నరుదగు కలహంసకులక । లారవ మెసఁగెన్. 50

తే. ఫుల్లదుత్పల నయనల । స్ఫురిత చంద్ర
ముఖుల గుముదాచ్ఛ హాసితలఁ । బూర్ణచంద్ర

కాంశుక స్ఫుటతారక । హార ధరల
యామినులఁ బ్రియతమల తోఁ । డనుభవించె. 51

క. కలముగ నవ్విభు యశముం
గలమావంతికలు గీతి । కలఁ బాడిరి పా
కలసితమహితేతసు భవో
త్కల మౌక్తిక రచిత హార । కల నాంచితలై. 52

ఆ. ఫుల్ల సప్తపర్ణ । పుష్ప సౌరభ భర
ప్రసర పక్ష్మలితము । వన్య వాయు
వార మకృత యంత్ర । వారణంబుల రాజ
వారణముల తోపెఁ । జేరి భృశము. 53

తే. గహన భూసతు లెల్లెడ । గాలిచేత
నవజపాదీప కలికల । నవధరించి
తేజమిడ రాజు నాన నీ । రాజనముల
నొసఁగిరి జయాశ్వములకు మ । హోత్సవమున. 54

సీ. హిమ భరంబులఁ దోఁగి । కమలాకర నికాయ
మతిమాత్ర మాహత । మగుచు నుండ
మృగలాంఛనుండు ని । ర్మలోదిత ప్రకాశుఁడై
కాంక్షింపరాని యా । కార మూన
మణిత ప్రణాద సం । భారా వితరముగ
క్షణదా చయం బను । క్షణము బ్రోయ
రాజదారల ముఖాం । భోజ వాటిక సిరి
యప్రతిశాసన । మై రహింప

తే. మదన కేలీకలాసక్త । మానసుండు
వాసవోపముఁ డధిక వి । లాసకలితుఁ
డైన నరపాలునకుఁ బ్రియ । మాచరింప
వరుసతోఁ వచ్చె హేమంత । వాసరములు 55

వ. మనోభవ సనాభియగు నమ్మహీనాయకుండా హిమాగ
మంబున ఫుల్లములగు మొల్లపూవులఁ బొదివిన ముంగు
రుల కొమరున నసమయంబునను ముక్తాకలాపాలంకృత
లుగాఁ దోఁచుచు బహుళకుంకుమ పంకవిలేపన ప్రస్ఫు
రదూష్మపయోధరమండలలగు నిజప్రమదలతోఁ నగురు
గంధిలములగు గర్భగృహంబుల నవిరతము విధిజ్ఞుఁడై
విహరించుచు శిశిరయామవతుల రాకకుఁ గుతూహల
మున నెదురు సూచుచుండెను. అయ్యవని పాలుని విలా
సినులు రోమాంచ కంచుకిత కుచమండలలు సీత్కార
ప్రచుర ముఖాబ్జలునై యవిశ్రాంతముగ స్మర తంత్ర
మనుభవించు చున్నట్లుండిరి. అంత నా రాజకుమారుఁడా
సహాస్యాంతమున రతి విభ్రమ పిశునములగు చలదృశల
యలికాగురు బిందువులచే శబలితములైన నవలవంగ ప్రస
వాస్తృత తల్పభాగముల మెట్టి యనునిశంబును పూచిన
క్రొత్తలొద్దుగ పూపొడి పూతలచేత జగి మిగులు చెక్కుళు
లతో కస్తూరికా తిలకాంచిత ఫాలతలంబులతో నాలోక
నీయములగు మృగాక్షుల మొగమ్ములకు నెమ్మనమ్ము
నప్పగించె నప్పుడు పులకితములైన యవయవములతోఁ
జలిగాలిపై వాదువెట్టుచు నవ్విభుని సవిధము జేరిన ముగ్ధ

వధూజనము భోగరససంభృతమగు స్వేదముఁగప్పి పుచ్చ నేరక యూరక లజ్జఁబొందె. కచగ్రహణ పూర్వక పరిచుంబనముల సధరవ్రణవేదన మఱింత సేయుచున్న యనాఘుని యుపతివితానంబు నవ్వ దాచుకొని రోషముఁ దెచ్చుకొని యెఱ్ఱని కనుఁగొనలతో చుఱచుఱఁ జూచెను. 56

తే. కలిత కంచుక లక్ష్య న । ఖ వ్రణంబు
నుత్త మాంగ్రిగహార మ । నోహరంబు
యౌవనోష్మ సఖం పచం । బైన కోమల
స్తన యుగంబయ్యె నరపతి । చలికి మందు. 57

తే. భూజనుల కెల్ల పూవుల । పొలప మొసఁగి
కిసలయమ్ముల దోయిలిఁ । బొసఁగఁ దాల్చి
కమ్మని పికమ్ముల రవమ్ము । గ్రమ్మ దేర
మనుజపతిఁ గొల్వ వచ్చె నా । మనియుఁ బూని. 58

తే. అభినవార్తవ సంపద । నధిగమించి
పూలగుత్తులఁ బాలిండ్ల । పొలపమూని
భ్రమర కాముకులనుఁ జేర్చు । వలపు నేర్చి
లలితదశఁ దాల్చె నుపవన । లతిక లోలి. 59

క. పొలయల్కలఁ బిఱుసను పొల
తుల హృదయము లలవడుటకుఁ । దోడిఁ జల్లిరి త
న్మలయానిల మాంత్రికు లు
జ్జ్వల మధుగంధిల రసాల । సౌమ రజంబుల్. 60

క. ఉద్యానంబుల వాలిచెల
సద్యుతులొ నవ పలాశ । జాలకములు సం

ఛేద్య పథికాస్త్ర మజ్జ
నాస్మద్యత్స్మర కేసరీంద్ర । సఖ కుటిలములై. 61

చ. తెగకొని సోలు తుమ్మెదల । తేకువ కజ్జలపాత రమ్యమై
జగమున నింపుఁ బెంప నవ । చంపక మంజరు లెల్లెడ న్విమా
పగమరమాపురంధ్రి చెలు । వంబున మారమహోత్సవం
బునన్ । దగఁ బ్రకటించు దీపములు । దారి వహించె
నుదారభూతితోన్. 62

ఉ. చారు విలోచనా వదన । సంస్తవ సంభృత సౌరభంబు వి
స్తారమొసంగెనమ్మధువు । స్వత్వమునన్వకులమ్ములందొగిన్
మారుతునందనుక్షణపు । మైత్రికి నీడుగఁ [illegible]మంబులుఁ
జేరిచెఁదానినొప్పుఁగద । స్వీయులకుం దమకల్మిఁ గూర్చుటల్.

ఉ. హోయిగఁ బ్రామోయుకుంతలుల । యందియలందిన యడ్గుఁ
దమ్మితో । నామొడఁ జెల్మి సేయుటనో । యట్టిదయానవ
పల్లవంబు భృం । గాయత గీతికా కలిత । మై తనరార
నశోక భూరుహో । చ్ఛ్రాయము దాల్చెఁ దత్వములు ।
సఖ్యమునం బొరి సంక్రమింపవే. 64

చ. గరితలు కౌఁగిలించిన వి । కాసరసంబున నల్లసిల్లి భా
స్వరముకులంబులం గగురు । పాటువహించినచొప్పుఁ గన్న య
క్కురవక మంకురాస్తుని య । కుంఠిత వృత్తమచేతనంబులం
బసవడిఁ జెల్లునంచునొక । భావము సూచన సేసెనెల్లచోన్.

మ. కలికా కార్ముకుఁ డధ్వగప్రతతిఁ దా । కందాడివో నూదు కా
హల నిస్వాన మనంగఁ బంచమరవా । భ్యంచత్పికీసూక్తము
జ్జ్వలమై లోకము నాక్రమించె మధురా । స్వాద్యంబు హృద్యంబు

జూ । త లతా నూతన పల్లవంబు లేన. కౌ । దార్యంబుఁ
జేకూర్పఁగన్. 66

సీ. పలకపై రతిపతి । వ్రాయ నుద్యోగించి
మతినున్న యాకృతి । పతిని వ్రాసి
రాతఁడు పులకింపఁ । బూతఁబూయఁగఁ బోయి
యూస్విన్న పులకిత । హస్తలైరి
తగిన రాగంబున । దర్పకుఁ బాడుచోఁ
దడబడి విభుచరి । త్రములఁ గొనిరి
భూమీశుపై గంధ । వోడిఁ జల్ల నుంకించి
యది చెమ్మటఁ దలఁగు । టరయ రైరి

తే. కంకణంబులు మ్రోయ మే । ఖలలు కలఁగ
హారములు చిక్కుపడ లురి । తాలకలయి
తొడరి రతిభేద ముయ్యేల । తోడ గఱచి
చెలులఁ గని చిన్నవోయిరి । చెలువ లప్పుడు. 67

శా. ఈరీతిన్సకలర్తు సంచయమునం । దిచ్ఛా విశేషంబులన్
శ్రీరమ్యుండయినిర్విశంకముగ ని । ర్వేశించియున్నంతలో
నారీవారమను క్షణంబుఁగొలువ । న్మన్నించె రాజన్యముం
బాకుండుత్సుకుఁడై । తృతీయపురుషా । ర్థంబుంగృతార్థంబుగన్

తే. దేవయువతుల కెనయైన । దేవులొఱయ
నందనము వోని ప్రమద వ । నంబునందు
సలలితంబుగఁ గుసుమాప । చయమొనర్పఁ
జనియె నొకపరిఁ బతి దివ । స్పతియవోలె. 69

చ. ప్రచలితుఁడౌ నృపాలు ముఖ । రత్నమణిమేఖలమౌ విలాసినీ
నిచయము, గంధవాహునలి । నిర్భరచందన శైలవల్లరీ
ప్రచయముఁబోలె వెన్కొనియె । వానిసశంకుఁడౌనచ్చెనాపునో
పచితరవంబు వెంటఁబడు । భావజుచాపముప్రోతకుద్దియై

తే. పటివహద్రాగ పూర క । ల్పములు కోమల
యంఘ్రు లోలయుటనంటిన । యావకముల
నరుణతరమై వెలింగె నా । సరణియెల్లఁ
జిగురు టాకులచేత నా । స్తృతయుఁబోలె 71

ఆ. వివిధ విలసితములు । వెలదుల యసితసి
తారుణ ప్రభంబు । లగు కటాక్ష
ములు సెలంగ దివము । వొలిచెను కువలయ
కైరవారవింద । ఖచితమట్లు. 72

క. ఆరాజుతోడ నడిచెడు
సారంగాక్షుల మిథః ప్ర । సక్తములగు వా
గ్ధోరఃణుల మధురిమలు బహు
ధారసభంగీతరంగి । తములై వొలిచెన్. 73

వ. మృద్వంగీ? ముందు పోవుచున్న హరిణ దృశల తెరువు వదలి మఱియొక దారిని మెల్లగా నడువుము. గమనవేగమున రాలిన హారముల ముత్తెముల వలన శర్కరిలమైనదీ త్రోవ దీన నీవడు గిడకుము. నలినముఖి? యిచ్చోటనిదుర పోవుచున్న రాజహంసాంగనల నందియల మొఱపంబున నేల మేలుకొలిపెదవు? నీపాదపద్మములగ్నములై యవి తప్పక తొందరకు బంధములయ్యెడు. అలికేశీ ? యిక్కరంగము

కరసఖర మరీచి మంజరులచే నాహతహృదయమై జలశం కచేఁ బసువెత్తుచున్నది. నీవొక పరివిలోకింపుము. చెలి! విలక్ష్యమై యది నియతముగ నివర్తించుచున్నది. శశి ముఖీ! శశికాంత కుట్టిమంబుల స్ఖలనభీతి నడుగుతీసి యడుగిడకుంటివి. ఇది నీదు వదనానుబింబ రాజియే కాని నవపంకజోపహారము కాదు. ముగ్ధరాలా! ఏమని మెత్త మెత్తగా నడచుచున్నావు. కితవుఁడు కామినులతోఁ గూడ నేగుచుండుట యెఱుఁగవా? క్రొత్తపూదుమారములఁజీకట్లు గ్రమ్ము నిమ్మహావనమ్ము పవలనక యభిసరింపఁ దగియే యున్నది. సారంగలోచనా! ఇంత ద్రుతగతి యేటికే? తెలిసినదిలే! ముందువోయి వెనుకకుఁ దిరిగి విభుని వదన కమల మవలోకించి సుఖింప నెంచితివి పొమ్మ. దయి తతముని యపరాంగ మంతకుఁ జాలదటే? హరిణ నయ నల మనములుజవనములు కదా? మత్తురాలా! నీ స్తన జఘన ఘనతనే నెఱుంగని దానఁ గాను. నీవు మాత్రము వడిగా నడువక తప్పదు. బహువల్లభు లగుభూవల్లభుల యువతిజనం బెడసేయక సేవించుకొనవలయును. నీవింత విచారింపవు. కలకంఠీ? ఇమ్మావి ప్రమాకునకు రాగాంకు రము లతిశయించి నప్పుడా నీ బాంధవము. ఎల్లప్పుడు సంగీత మపేక్షింపదు కాబోలు. సాహిత్యమే దీనియభి లషితము. రసార్ద్రా! నీవేమి రోహిణివటే? రాజు మన్నన వడయ నోషధీశుల నమ్మరాదని యెఱుఁగవు కాబోలు! ఇట్టివారి సంగతి మంచివారలకుఁ గూడఁ

గూడనివాడు వచ్చునే. చెలీ! నీవు మిక్కిలి మెల్లగా నడుగులు లెక్కపెట్టుకొనుచు నడువుము. ముందుపోయెడు వారు పోవ, విభుఁ డొకప్పుడు వెనుకకుఁ దిరిగిన నీయదృష్టమే మెచ్చవచ్చును. సఖీ? చాల దూరము నడిచితివి కదే? యింకెంతద వ్వాయుద్యానము. నీ మొగమ్మెల్ల చెమ్మగిల్లుచున్నది. అలంకారప్రియా! సఖి నిన్నిప్పు డొకసారి చూచిన నాకు పసదనము. అనుచు ననేకవిధ కథనములతో.

౬. చనిచని జనపతివనితలు
కనదలి సంకలిత గీతి । కాపంచమని
స్వన వినుత పికకూజన
ఘనకౌసుమవనముఁ జొచ్చి । కనునన్మసలై. 75

ర గ డ

చూచితె యశోకమును । సుందరి! యశోకమును
దాచితిని తొలిపూవు । దర్పకునిఁ బూజింప
నవయవ విహీనుఁ జెలి । యర్చింపఁ దగవటే
నవమన్మథునకిమ్ము । నాతిరో యట్లైన
చూతమే చూతంబు । సూనాస్త్రసంపాది
నాతిమన మెవ్వరమ । నగ మర్మమెఱుఁగవిటు
చిదిమెదను కురవకముఁ । జెల్వయళి రేపకుము
వదన సౌరభమెంచి । వదలదది వెంటఁబడు
నెలమావిఁ జేరకుమ । యింతిగో కోకిలము
చెలయు నీకెమ్మోవిఁ । జిగురుపై రుచిమాని

తిలకంబుఁ దిలకింపు । తెఱవనాకన్నూను
కలికి కన్నులనిండెఁ । గౌసుమపరాగంబు
రాగంబుఁ బొందెనదె । భోగముదినాఁపు మెల
నాగ! పూవులుపూచె । నడిమింటఁ గ్రొన్నునుము
కమ్మతెమ్మెర లిందుఁ । గాంత! పైకొనఁజొచ్చె
నమ్మఁదీరదు నచ్చిసం । దిరుగుఁ బోతులను
మోదమున విప్పారె । ముదితరో! పలాశంబు
వేదుఱాచె దయ్యెంబు । విరహి పలలాశంబు
నకులము ల్నింపితివె । పడతి! నీయొడి నింప
నొకజాతి కుసుమంబ । యొయ్యారి! నాకించు
నించువిల్తుని పూజ । కేవిను గ్లోసితివి
యించువిల్తుని పూజ । కే విరు గ్లోసితిని
పున్నాగముల సేవ । పూఁబోండ్ల కేనాఁడుఁ
బున్నాగముల సేవ । పూఁబోండ్ల కేనాఁడుఁ
నాఁడువారల కింత । యగునె స్వాతంత్ర్యంబు
లాడువారల కింత । యగునె స్వాతంత్ర్యంబు
లిటు కంటకం బంటె । నిగురుఁ బోడిరో! చూడు
కటు కంటకిత మయ్యెఁ । గాయమూరా! చూడు
మీనాక్షి నెమ్మేను । మెఱసెఁ జెమ్మట గ్రమ్మ
కౌను నల్లలనాడెఁ । గందె నీచెక్కిళ్ళు
నిందాక బాలుఁడే । యినుఁ డెంతవాఁ డయ్యె
సుందరుల గాఱించె । సుదతి ఖర కరములను
జాలఁగా శ్రమమయ్యె । జానలారా! చాలుఁ

బూలకై దూరకుఁడు । బూవుటీరమ్ముల
వని నవలఁ గోసికొని । వసంబుజాతాంబకలు
జననాథుతోఁ గూడ । జలమాడు వేడుకలఁ
గ్రొమ్ముడులు వీడంగఁ । గ్రొంజెమట లెగయంగఁ
గమ్మనౌ పలుకులకుఁ । గలహంస లెదురు కొన
కమలాకరముఁ బోని । కమలాకరముఁ జేరి
కోమరారు తనువులను । గోర్కెమైఁ దాల్చి రాగి. 76

క. ఈరీతి విభుని తోడఁ జ
కోర విలోచనలు దిగిరి । కొలనున నదియుర్
స్మార వరుణాస్త్ర మన న
వ్వారి తపన తాపవహ్ని । బాణము నాగన్. 77

తే. బాహు యుగమున నుడుప క । ల్పన మొనర్చ
చలిత జఘనోరు బింబతా । చాసల కొగి
నీతలాడుట నేర్చెను । కైతవమునఁ
జలిసెఁ బురుషాయి తోపదే । శంబు నృపతి. 78

మ. అవనీశుం డభిలాషియై సలిల మొం । డబ్జాక్షిపైఁ జల్లనో
క్కవధూటీముఖచూర్ణపత్త్రమమునా । కుంబేలకోయమ్యో
నా । ధవులీలాసలిలాపవారితకరో । త్సంగాగ్రసంస్పృష్టమై
సవతుల్కన్గొనఁగాఁగలించెనదిమా । త్సర్యాత్సదంభంబునన్.

సీ. పాద పద్మంబుల । పైఁ బడి పొరలాడి
రమిత్సంగ తలముల । యుదుటు దాటి
నీవి బంధము తోడి । నెలవుల కెగఁ బ్రాకి
నాభి చక్రంబు రం । ధ్రంబుఁ దాకి

యుత్తుంగ కుచతటు । లొరయసి యుద్ధతిఁ బొంగి
కంధర వీచిదో । ర్బంధ మొసఁగి
ఘననీల కైశికం । బనువు మైకొనఁ దాల్చి
ముఖ చంద్రబింబంబు । ముద్దు వెట్టె

తే. యాలతాంగులఁ గొని చెంది । నంబు పూర
మంతరములేని రాగర । సానుభవము
జడధు లచ్ఛలు ననరాదు । స్మరుని బారి
కగ్గమొసఁపు పార వ । శ్యమ్ము మొందు. 80

తే. సలిల హతిభీతిఁ దిరిగిన । చాన వెన్ను
వెంట నంటి చలించిన । వేణిఁ జూచి
భావజన్మాని పలకయు । వాలుననుచుఁ
దలఁచె నెమ్మది నద్దరా । ధార భుజుఁడు. 81

మ. ఒకకాంతామణిమై నఖక్షతముల । త్యుత్కాటమ్ముఁ గాడె
ఱెప్పల్వ్రా । ల్చక యట్టే కనుఁగొంటకున్మనసు నా । వ్వన్వో
అయ్యోక్కర్తుపా । ల్చుక భూనాథలలామ్ముపై సలిలము ।
ల్లోరంబుగాఁ జల్లి యం । బకయుగ్మంబు మొగుడ్పఁ జేసెఁ
గసివా । వం బూటసయ్యాటలోఁ. 82

తే. రతివిధంబున జలకేళి । రాగవతుల
యధర మమలము నయనమ । నంజనాభ
మపగతలలామములలాట । మాచరించి
మేదినీపతి మది కెక్కె । మెచ్చుఁగొనియె. 83

క. గంధము పూతలువో సర
వింద పరాగంబు గవిసి । వెలదుల కుచ సీ

మందలము గొనిన నఖపద
సందోహము గానరాని | సొగసు వహించెన్. 84

క. పడతుల యువతంసంబులు
కడునడచి పాలం బ్రవాహ | కము వెలివెట్టెన్
జడమైన జంతువేనియు
నోడఁగూడునె శ్రోతులం బోఱగు | సద్వృత్తాంతోర్మిన్. 85

తే. సకల లులితలలామ చ | ర్చికలు రాజ
శేఖరుని మహిలామ చ | ర్చికల వాసు
వారి పూరంబు విడనేర | వైరి విహృతి
రస వశంబునఁ బ్రియుని వా | రణ మొనసియు. 86

క. అంతట విహారఖేద
శ్రాంతలు కాంతలునుఁ దాను | సరసి వెడలె భూ
కాంతుండచ్చర లేమలు
శాంత మొఱయ నబ్ధిఁదోఁచ | బుధతరు వసఁగన్. 87

తే. తడిసి యొదికిఁ జీరపైఁ | దళుకు లీను
నంకముల సొగసు నఖదళ | నాంక రుచియు
సలిలదంతుర దీర్ఘకుం | తల కలాప
మంగనలకై వసము సేసె | నధిపు మనసు. 88

తే. చికురనియమనములయందుఁ | జిగురుఁబోఁడ్లు
ధౌతపరిధానములఁ దాల్చు | తఱులయందుఁ
దత్తదభిమతపద మ | యత్నముగఁ జూచి
కాము నేలితి ననుకొనెఁ | గంపరాజు. 89

శా. సైరంధ్రీకృతసంవిధానము పరి । ష్కారంబుతో నొప్పియు
న్నారాణ్మౌళి పురంధ్రులుం గొలువ శు । ద్ధాంతంబునం జేరి వి
శ్వారాధ్యంబు త్రయీనుతంబు త్రిపుర । వ్యాపాదనం బౌ మహం
బారాధించియథార్హ్యతం గడిపె ధ । న్యంబౌ సహశ్శైషమున్.

ఆశ్వాసాంతము

శా. విద్యాస్థాన వినిర్ణయాది రచనా । విఖ్యాతభావోదయా
మాద్యద్వైరివివాదఖాదనకలో । న్మత్తాశయ ప్రోచ్ఛ్రియా
హృద్యాత్మీయ విధేయబోధకలనా । హీనోపలబ్ధిప్రియా
సద్యస్సత్ఫల దానమానితమునీ । పాత్రా పితాయత్యయా.

క. కాదంబరీరసాతిగ
కాదం బర్యాంధ్ర కరణ । కల నాంచిత స
ద్వైదుష్య ప్రకటిత కవి
తాదయి తత్త్వాను యోగి । తరుణ విలసనా. 92

మాలిని

దలిత కలుషజాలా ! । ధ్యాన యోగానుపాలా !
విలులిత విషయాదీ ! । వేత్తృ వేద్యత్వవేదీ !
ఫలిత నియమచారీ ! । భస్మ రుద్రాక్షధారీ !
సలలిత గుణపూర్తీ ! । సాహితీ చక్రవర్తీ ! 93

గద్య.

ఇది శ్రీమదుమామహేశ్వర చరణనలిన నిత్య సేవా
సమాసాదితానవద్య కవితాయోగ హృద్య సహితా
త్రేయ గోత్ర పవిత్ర హనుమత్సుధీ తనయ విదితనయ
లక్ష్మ్యంబా గర్భ శుక్తి ముక్తాఫలాయమాన వేం
కట కవీంద్రాత్మజత్వామాన హనుమాంబా
శమీ గర్భ హవిర్భుజాయమాన శ్రీ దేవీ
సేవ్యమాన రాఘవ నారాయణాభిధాన
ప్రణీతంబైన
మధురావిజయమను శ్రీవీరకంపరాయ చరిత్రమునందు
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

ఓం

శ్రీపరమేశ్వరాయనమః

శ్రీ మధురా విజయము

తృతీయాశ్వాసము

శ్రీ వాణీ సాహిత్య
ప్రావీణ్యా యశోఽనవద్య । రామాపత్యో
ద్భావాయిత పరమేశ్వర
సేవాఫల నాగలింగ । సిద్ధమనీషా ! 1

వ. అవధరింపు మారాజన్య మాన్యాంగన వర్ణించిన చారిత్రాంశంబు పరిపాటి వాటముగా. 2

తే. అంతఁ గంపనరేంద్రు నీ । మంతవతుల
మోముఁ దమ్ములసిరి పంక । భూచయమ్ము
చేత దోఁయించి యపరాధ । భీతినాఁగ
చరమగిరికందరముఁ జేర । నరిగె నినుఁడు. 3

ఆ. అంబుజములు తనమ । హంబెల్ల జూఱసొన
నార్కువలన మఱల । నదిగడింప
నలఁగ వేగవల్గితాశ్వంబు । హరిదశ్వుఁ
డపర సలిలరాశి । యందుఁ జొచ్చె. 5

క. వరుణాంతఃపుర కాంతలు
హరి మండలముం దలంచి । రసస్వర్ణా స
త్వరతం డుల్లినదినరమ
హిరణ్యమణికుండల మని । హృదయములం బూనెన్. 5

తే. తరణి కరముల తాకున । నరుణములగు
నరుణ తరుణుల సుకపోల । ఫలకతతులు
మదఱఁపుఁగ జెఱ్ఱఁదనమూనె । మునుపె సమ్ముఁ
జవిఁగొనక మున్న ధార్ష్ట్య మ । ర్ఘ్యమను మనునె. 6

క. హరి యంతవాఁడు గమలో
దరమదిరంగరఫుటములఁ । ద్రావి విడిచెనన్
బరముఁ బ్రచేతసునాశా
కరిగమనందవిలె మదవి । కారంబనదే ? 7

మ. ప్రథమాశావిరహంబునం గమలినీ । బంధుండు సంతాపమ
త్యధికంబాత్మ వహించి యంత నపరా । వ్యాసంగముం
బొంది యీ । విధమెల్లనమ్మఱచె నన్నరాగులమనో । వృత్తి
న్విమర్శించి యీ । విధియుం గన్గొన నేరఁ డుత్తములు
యు । ద్వృత్తుల్కరంబ బ్రముల్. 8

క. పరదేశమునో నెంచిన
హరి పునరావృత్తిఁ గోరి । యబ్జిని మొగిచెం

గరములనఁ గరమువొలిచెం
దరముకుల ద్దలములైన । తామరపూవుల్. 9

ఉ. పంబినగాడ్పుచే నెగయఁ । బాఱుతరంగములందుఁ దోఁచునా
బింబపరంపరం గనిన । విజ్ఞులెదండల పోసిరట్టిచో
నంబర వీధినుండి డిగ । నంబుజమిత్రున కంబునాథుఁడా
యంబుధిఁ గట్టినట్టి మణి । యంత్రితమైతగు మెట్టుకట్టుగన్.

సీ. పడమటి మున్నీటి । వాకలోఁ దోఁచిన
ప్రతిబింబమున డాయు । భానుబింబ
మహాఘనసాన నా । ట్యము సేయు ధూర్జటి
పైడి తాలంఫు వి । భ్రమముఁ దాల్చె
సంశు మంతుఁడు వోవ । నాకసంబుననున్న
కొన్ని యాతని కరాం । కురము లప్పుడు
తఱిపేరికిరాజు । విఱిచినఁ జెడిన య
హార్స్వతృఘ్రం గొమ్మ । లనఁగనయ్యె

తే. రేయిఁదిలకించి యొడపడు । రీతి నెంచి
తమ్మిపూలఁ దలంచి ద్వై । న్యమ్ముఁ బెంచి
నోటి బిసములు రాల నెం । దును జలించి
కాంచె దినవాథుఁ ద్రోవ జ । క్కవలకవలు. 11

తే. విష్ణుపద మతిలంఘించి । విపతితుఁడగు
ఖగతి నొందుపలక్షించి । ఖగములెల్లఁ
జలనములుమాని మిగుల భీ । తిలిన యట్టు
లొయ్యనొయ్యన గూళ్లలో । నొదుగఁబాఱె. 12

క. మునుఁగంబడు నినమండల
మున దొనికెడు ఘృణివితాన । మున రంజతమై
వనధి మధుకైటభాసృ
గ్జనితారుణ్యమగు నాఁటి । కల మెఱలఁ గొనెన్. 13

మ. పరితాపంబువియోగినీమనములన్ । భానంబుజ్యోతిర్లతాం
తరభూమిం దగడాచి పోవు రవిపై । న్యంబుద్ధతిందక్కి పో
వ రయంబొఱఁగఁ జీకటుల్గవిసెనా । భాసిల్లె మందాతపా
వరణంబే దఁగఁ జెట్లనీడలెగువం । బాఱం బ్రదోషంబునన్

తే. భావిభావితమైన గ । భస్తిమాలి
బింబ మంబుధిలోఁ జల । నంబు నొంద
మాటిమాటికి నాల్కల । మాంసఖండ
మనుచుఁ దాటించె శఫరంబు । లాసమిగుల. 15

చ. తనయరవిందమందిరము । తల్పులతేకులుమూసి పైన వ్రా
లిన యళికైతవంబునఁ జ । లింపనిజాతుషముద్రవైచి డా
చిన మధుసౌరభంబు లొరు । చేతికిఁజిక్కకయుండ నెల్లెడం
దినరమకాపువెట్టి చనఁ । దిగ్గెడు యామికులట్లు తుమ్మెదల్

మ. హరిరథ్యమ్ములగిట్టలన్నెగయున । స్తాద్ర్యగ్ర్యధాత్వోఘమో
వరుణా శారుణ కందుకం బో! యన భా । స్వద్రూప
యాసంధ్య వా । సరవేషంబును వీడి కాలనటుఁడా ।
స్థ న్యామినీభూమికం । దరిఁ దాల్పం దెఱవైచె నానాక
ముహూ । ర్తం బాక్రమించెన్దివిన్. 17

ఉ. ఆయెడ వచ్చుచున్న నిశ । యంఘ్రులలత్తుకవోలు సంజ
కెం । జాయఁ గరంబితంబు ఘన । జాలము తేజము మింటఁ

దోచెన । చ్ఛాయ మగంతు సంభ్రమునఁ । సత్వరుఁడై
దుముకన్పముత్థితం । బై యలరారు విద్రుమచ । యంబనఁ
బల్లవ కోమలచ్ఛవిఁ. 18

సీ. ఆశావధూమణు । లవతంసముగఁ జేయు
లలితతమాల ప । ల్లవచయంబో
రజనిమోమునఁ బత్ర । రచనం బొనర్చిన
నిగనిగ లాడెడు । మృగమదంబో
దినమణి మణులందుఁ । దేజంబు చల్లార
నెగసి రోదసినిండు । పొగలప్రోవో
మగలెల్ల మొగుడుఁ దా । మరలఁ జిక్కిన జాలి
రేగి మూగిన భ్రమ । రీనికరమొ

తే. హాలిహాలంబున దలనంబు । నంది మెఱయు
కలిత యామునకందల । కాలిమంబొ
యనఁగ నంబర తలమెల్ల । నాముకొనియెఁ
దరతరమ మీఱి యతిసాంద్ర । తమముతమము. 19

తే. ప్రొద్దుదివ్వెకుఁ బొడమిన । పొగలవలన
నాకసంబున దట్టమై । యదిరిరాలు
మసియనఁగ నల్లనైనత । మంబుజనుల
కనులు మూయించె నెద్దియుఁ । గాంచనీక. 20

తే. బిందుజాలకమునుఁ బోని । పిన్నని యుడు
గణముతో దట్టమైన చీ । కటిఁదలంచెఁ
బ్రజ దినాత్యయమునఁ దాండ । వంబు సలుపు
శివునిచే జాఱిపడు గజా । జిన మటంచు. 21

క. అతిపరుషాతపమునఁ దా
పితమగు గగనమునఁ జెమట । బిందువులన సూ
చిత తరలద్యుతులగుచుం
గతి పయములు పిదపఁ దార । కంబులు తోఁచెన్. 22

చ. సమయకృషీవలుండు నవ । చంద్రిక పేరటి పైరుఁ గోరి సం
తమస జలంబునం గలిపి । తం బొనరించిన మింటినేలపై
విమలములైన చుక్కలను । విత్తనములై వెదవెట్టఁ దన్మయూ
ఖములను మాఱు పేర । మొలకల్మొల తేరెడుఁ దారుమారుగన్

తే. తిమిరమునఁ గందలిత మభ్ర । దివ్యతరువు
సంజకెంజాయ చివురుగా । శాఖ లెల్ల
యాశలునుఁగా నిరంతర । మగుచుఁ బూచె
నడుసుమంబుల వెన్నెల । పోఁడులు నెఱయ. 24

క. అనురాగాంజనమును లో
చనములకిడి వెడలెడు నభి । సారికల జనుల్
గనుఁగొనిరి మొనయు జీకటి
కను మఱువునఁ గూఢ శ్వసిత । గంధముచేతన్. 25

తే. పవలు విలయంబునొందఁ న । ర్భకులువోని
శరణ దీపము లారాత్రి । జనని నెనసి
యాత్మదశ కర్హమైన స్నే । హంబుఁ గొనుచు
వృద్ధిఁ జెందెను లోకంబు । వేడ్కఁ బెనుప. 26

క. ఇనులగమి యనెడు తుఱుమునఁ
బొరిరిక్కల విరులఁ దుఱిమి । పూచెడు నిండీ

వరము మొగమలర మిక్కిలి
నిరీక్షణము సేయఁజొచ్చె । నిశ శశిరాకఁ. 27

తే. అంతక్షణదాగ మొల్ల స । దంబురాశి
వీచికాగ్రోచులం బోని । విధుకరముల
యంకురంబులు విలసిల్లె । సట్లు కొన్ని
శాతమఖమా దిశాముఖ । స్థలమునందు. 28

సీ. ముగ్ధాల సత్వంబు । ముద్దుల మూలగా
రాణించు తరలతా । రకలతోడ
నిట్టూర్పుగాడ్పుల । నెలవునాఁడగిశర
కాండపాండురమౌ మొ । గంబుతోడ
నవ్యోక్తి మధురిమ । నవ ధరించిన మేలి
పులుగుల పలుకుల । పొలుపుతోడ
నంతిక విగలత్త । మోంబరమై పంపి
మెఱుఁగారు కలికి వె । మ్మనితోడ

తే. వాసవాశావధూటి గ । ర్భంబు మోచి
మోచి తెఱియైనఁగనె మగ । మొలకనొండు
నతఁడుదయరాగ లోహిత । మైన యొడలి
తోడఁ దోతెంచెఁ దొవలకు । దొరనటంచు. 29

ఉ. యావక పిండరక్తమగు । నాహిమదీధితి మండలంబు దే
వావలి నేలువానిదెస । యాననమండలి చెందిరంపుఁ బొ
ట్టా వెడవింటివానికయి । యుప్పడపూచినహల్లకంబులం
బ్రోవిడిపోతఁబోసినవి । రోహితమాగడుగాయనందగెఁ.

తే. పరుషుఁడేమైన నట్లు ప్ర । భానిధాన
మగునినుఁడు వోవవిధురమై । నట్టి జగము
నల్లమెత్తని కరముల । నాదరించి
యూరడించె నవాభ్యుద । యుండు రాజు. 31

సీ. కార్యజ్ఞుఁడైన య । క్కంపనృపాలుండు
సమయోచితాచార । సమితిఁదీర్చి
గంగాభిధాన యో । గఖ్యాత సవిధంబు
నందున్న ప్రియతమ । నాదరించి
కమలాయతాక్షి యి । క్కాలంబు సరసమా
వర్తనఁగై సేయఁ । బడెడుఁగాత
త్వద్వచనం బమృ । తంబు నీతము చెవిఁ
ద్రావించు కుతుకంబుఁ । దాల్చినాడు

ఆ. జుమ్మటంచుఁ బలుక । సారిది ముఖాంబుజం
బించుకంత వంచి । యినునిఁ గాంచి
రసవ దనఘపద స । రస్వతియనవా స
రస్వతిం గ్రహించె । రాజవదన. 32

తే. ఇంచు కమ్మనిగాలితో । నెనకమెసఁగు
వలిపె వెన్నెల లెల్లెడఁ । బొల రాజ
చంద్ర! వెడవింటివానిఁ బో । షణము సేయు
కాలము గనుంగొ నంబడుఁ । గాత మిదియు. 33

తే. చాలకాలంబునకువచ్చి । చలువలదొర
గట్టిగాఁదూర్పు దెసపొల్తిఁ । గౌగిలించి

కరనఖంబులఁ దన వియో । గమున నైన
తిమిరవేణిక నాఁగిఁజక్కఁ । దీయఁజొచ్చె. 34

క. మిక్కిలి తొలిచుల నెత్తికి
నెక్కి నభఃపాత్రమందు । నెసఁగుఁదిమిరముఁ
రిక్కలదోరపీల్చెడు నిదె
గ్రక్కున ఘృణికణ మృణాలి । కాముఖములతోఁ. 35

క. నీమమునఁ గాచికాచి త
మోమయము నినఁ ముదయరాగ । పుంజ్వలనముచేఁ
భూమీశ! సోమసద్ధిశుఁడు
కౌముది యుతఁ జేసె మేలి । కలధౌతంబుఁ. 36

క. శశియను శంఖపుఁ బెట్టె
న్నిశ గైకొని యెనగఁ బొసఁగు । నెఱఁ గుముద విభా
విశదము వెన్నెల పుట్టము
దిశయను నవలా ధరించి । దీప్తి వహించెఁ. 37

తే. వాసవాశా సుకృశఁ జేరి । వలఁపుఁ బెనిచి
కరములను జాచి కుముదిని । కనలువాపి
చిత్తజుని మామ యామిని । చిత్తముఁగొనె
నమ్మరాచెందుగమితల । నమ్మచెల్ల. 38

చ. కరముల మాటిమాటికిఁ గలు । గానిఁ బగా నొగిఁజొప్పుచు
న్నృథా। కసుఁడతి రాగియై నలిని । కై వెడచేతలుచేసెఁ
గాని య। ప్పురము పతివ్రతామణియు । వానికి లోఁబడ
దయ్యె నద్ది రా! । తనుఁజుం సత్వ మిట్టిదియ । తప్పొనరించిన
మంచి సేసినఁ. 39

తే. తా నమావాసయమావాసకుఁ । దపనుఁ గలిసి
కొంత వేండ్రంబడిగి తెచ్చు । కొనునో యేమొ
కాకయున్న వియోగులఁ । గాల్చునెట్లు
తొవలనెలయించు కరములఁ । తుహినకరుఁడు. 40

మ. పురుహూతోపల ఖండమేచకరుచిం । బూర్ణేందునం
దొప్పుక । ప్పరయం గౌఁగిటఁ జేరియుండిన త్రియామా । మాంకా
రమాఁగానియే । హరిణాంకంబునఁ గాదటందురొరుల ।
జ్ఞానేమొ! పూర్వైక భూ । తరధాఁగంబగు నాఁడు
పూయఁ దిరమా । తారంచు నేనెంచెదన్. 41

వ. మఱియు నెఱజాణయగు నీనీరజారి యందు బహువల్లభుఁ
డగుటఁ దక్కినవారికన్నఁ దనపై నెక్కుడు మక్కువతో
మెలఁగ వలయునని రోహిణియో? గురుదార యని నిర
సంపక తనకుఁ గైవసము కావలయునని తారయో?
వెట్టిన వేరులు వారుచున్న మందో? మాఁకో? తమతమ
భాగము లెచ్చు తగ్గులు లేకుండఁ గైకొంటకై యమృ
తాంధసు లుంచిన మిల్లిగరిటయో? చిత్తమున కెక్కిన
వైరియగు జీకటియో? యబ్జనామమ్మునఁ గొని చేరిన
యళిపుంజమ్మో? కలానిధాన మగుట లక్ష్మబిగింపో?
అమృతమయుం డగుట నిండారఁ బాఱెడు పిపీలికా నివ
హంబో? బింబపదంబు విని వ్రాలిన చిలుకయో? శూద్ర
ధరుండు గాన తద్వర్ణకమో? రాజుగాన హృదయ
స్వభావమో? తేజంబుగాన ధూమంబో? గగనాంగణ
మున వెట్టిన దీపంబుగాన కాడియో? అత్రిముని కంటి

ఘసికాన. నలకయో? కలంకమను పేరఁ బాదుకొనినొ.
ఇంక నిట్టిత్రోవల నేకములు కలవు కానియింతకన్న, శివశిరో
మణియగు నీసత్పతి హృదయ మండలము పరిశుద్ధమగుట
ధ్యాన యోగంబున నిలిచి పోయిన, మహాకాళి యునిన
సమంజసముగ నుండునని తలంచెద. పక్షాంతరంబున,
విరహాపాత్రు నక్షి జ్వలనంబునకోడి యమృతమూర్తి
యగు మామ మాటున డాగి గుటిత్రమైన లోకమెల్లఁ
జీకాకు సేయు శృంగార యోనిచ్ఛాయ కానోపు.
కాకున్న వెన్నెలయను పేరఁబూదుమారము లీతమో?
మేనినుండి రాలఁ గతంబేమి? మఱ్ఱాఁ రే? యీమామఁ
డెంత మాయలమారి. ఇప్పు డేటికిఁ గాకుండ విరోధ
యగు నంబాదయితు మూర్ధంబునఁ గదా యమరినాఁడు.
ముందట మేనమామ సుధానిధి, వెనుకఁ దోబుట్టువు గగన
ప్రవంతి, హృదయంబునఁ బ్రియయగు రతి. ఎక్కడఁజూచిన
విశ్వరూపుఁడగు మాధవుఁడు దేవవిభుఁడు తన వాఁడేకదా!
ప్రసూనములకు శిలీముఖములకుఁ గొఱంత యెక్కడిది
మందుఁడేమైన మారుతుఁ డీతనిపని సాధింప నేరనివాఁడు
కాడు. ఇవి యిట్లుండ దయారసమున వాత్స్యాయనముఁ
గూర్చు చూపులతోఁ దన యుపాస్య దేవతయగు జగ
దంబ సన్నిహిత యయ్యె నగ్గుడేమి సేయు? లోకమేమి
సేయు? యోగవంతులెల్ల నతని మెచ్చు బలగము. ఈతని
మతము విశిష్టాద్వైతము. దానన యోగివియోగి శబ్దము
లకు విషయ మించుక భిన్నమైన నర్థమొక్కటియే. వీని

మంచిచేసికొన యుత్తమైన ముక్తికాంతను సేవించుకొను చుంటినని వాక్రుచ్చియే తీరవలయు నితని యనుగ్రహం బున దుఃఖాపాయమూలమగు మోక్షమొదవు నీతఁడికా లంబుఁ బరిపాలించు నికాలంబు వీనికిఁ గూర్పు. రాజ శేఖరా! భూవల్లభా! మదనమోహనా! విధువదనా! వశీకృతాశా! యివి యన్నియు నీ విలాసావతారంబులు. ఇకాలామలెల్ల నీవయనియద్వైత భావంబున నిన్ను సేవించుకొని, నీయనుగ్రహంబున నాప్తాఖిల కాముగానున్న దాననని పలుకుచున్న ముగ్ధరాలి ప్రతిభాలతిక యల్గికకు ముగ్ధుఁగొని వర్ణింపరాని పారితోషికము లొసఁగి భోజనా ద్యుపచారానంతర మారాజమణి చిలువపాన్పుచెలువ మె నయు సుమతల్పంబున సుఖనిద్ర నొందె, నంతఁ గొంతసేపు నకుఁ గరుపాఱుమోమున వ్రేలు ముంగురులతోఁ జెరిగిపో యిన చేర్చుక్కతో నుద్బాష్పములగు కన్నోయితో వేడినిట్టూ ర్పుతో విన్ననగు నాననముతోఁ దూలు మైదీవతో వ్రేలువేనలితో మాసినచీరతోఁ బాసిన యలంకారముతోఁ జూడరాని యవస్థ నొందియు నొక్క తేజంబున, మహాను భావత్వంబుఁ బ్రకటించు నొక్క యన్నులమిన్న యన్నె లతేని కన్నుల యెదుటఁ బొడసూపుటయు, నద్దినదయా ళుఁడు తొలుత సభయమని తగు సత్కారము లాచరించి, కుటుంబినీ తిలకంబ! నీవెవ్వతవు? నీకీ కడగండ్లేలవచ్చె? నీకడగండ్ల నీరుగాఱుఁ గారణంబేమి? నీమేని కీవికృత వేష మనుచితముగా నున్నది. రాజరాజుపైఁ బలుకతో వచ్చిన

యంకవే? రక్షఃపీడితవగు నాకలక్ష్మివే? దుర్జాతి భార ఖిన్నవగు భూరమణివే? నాయందఁ జేరితి వింక భీతిలనేల! పౌరుషంబున సాధ్యమగు నుపకృతి యొనర్చెద, నసాధ్యమునకుఁ దపంబొనరించి యైన మేలు సేసెద. దాపక నీ యుదంతంబంతయు నడుపు మనినఁ దేరిన డెందముతో, విచ్చిన మోముదమ్మితో నమ్మానవతి యమ్మానవపతిఁ జూచి మహారాజ! నీగుణగణంబుల వర్ణింప నేనెంత దానను? ఇట్టివాఁడవు గావుననే, రెండవ శివుండగుకుంభసంభవుండు నన్ను నీకడ కనిపిపుచ్చె. దీనురాలనగు నాయందలి వత్సలతతో మహానుభావుండగు నత్తపోనిధి యందలి బత్తితో సహజమగు సత్త్వముతో ననుధరింపుము. దయాశరధీ! నా పేరు మధుర. నే నొక పురంధ్రిని. నా యునికిపట్టు మధురాపురి. దక్షిణాశాసఘాటీమణి మణిహార లతిక, ఆహారము కుదారమణి సుందరేశ్వరుండు. బహువైభవ మనుభవించిన యమ్మురికికిఁ గాలవశంబున దుర్జనులవలనఁ గలిగిన యిడుములుఁ దలఁచుపాటివియె? ఆశ్రయాశ్రయులలో నొకరి బాధ యొకరిది కాదా? కరుణార్ద్రా! వినుచుంటివా? దక్షిణాశ యదక్షిణాశయనయ్యె. సుందరేశ్వరుం డసుందరేశ్వరుండయ్యె. నా యం దమధురత సాక్ష్యమిచ్చుచునే యున్నదికదా! రాజసింహా! ఇప్పుడప్పురి వ్యాఘ్రపురి యనిన బాగుగా నుండును. ఎంత కష్టము! తన మొదలి పఱప్పున యోగనిద్రఁజెందిన దను

జారి నుద్విగ్ను నొనర్చు నను భయమున సింహకులపతిసడ
లిపడు నిష్టకలఁ బడగ గప్పి తప్పించు చున్నాఁడు జుమీ !

మ. అకటా! యేమనుదానసాలెపురువు । ల్ప్రాంతమ్మునంబైనస
ల్లికతోఁగూర్చినబూజుచాందినిగనో । లిప్పర్క్షసంవారముల్
వికలత్వంబెనయుంగనుండి యటవీ । వేదండముల్ఘ్రీమ్ముగవం
తకు నెల్లన్సయిరించునోర్పుగజదై । త్యధ్వంసికా! భూవరా!

తే. దర్పకారాతి చుట్టును । త్ఖాతకేలి
సలుపు గజముల తాకోర్చు । శాంతి నొంది
యుండ నుండక ఘూర్ణిల్లు । నూర్ణనాభ
కులము లాయడ్డ పడునవి । కువలయేశ ? 44

చ. ఇతరములైన వేలుపులయిమ్ములుఁ గూడఁ గవాట సంపుట
ప్రతతులఁ బుర్వుచేరి తొలు । వస్త్రగృహ సంధుల గడ్డిపట్టి గ
ర్భతలము లెల్లెడ న్వ్రాలిగి । పైఁ బడనున్న దశం దలంచినన్
ధృతి కనకాచలా! గవియు । దేరెడు దుఃఖము నాగశక్యమే?

తే. మున్ను మద్దెల మ్రోతల । ముఖరములగు
దేవళము లెల్ల దిక్కులఁ । దిరిగి యఱచు
ఫేరవంబుల యత్యంత । భీకరంబు
లౌ రవంబులఁ దుములంబు । లయ్యె నిపుడు. 46

చ. మునుతనసంచరించుపొల । మున్మరియాద సతిక్రమించి, పె
ల్చిన బహుజీవనంబు లని । శంబ పదంబులపాలు సేయుచుం
బెనఁగొని పొంగి చూఱఁగొని । వెన్నడియట్టి తురుష్క
జాతులం | గనుఁగొని సహ్యకన్యకయుఁ । గాఱియ వెట్టెడుం
జూ నరేశ్వరా ! 47

ఉ. జన్నములందుఁ దోఁచుపొగ । సౌరభము ల్వెదఁజల్ల నెప్పుడు
న్నున్నత వేదవాదముల । సంస్తవ మందిన యగ్రహారముల్
చెన్నతి విప్రమాంసముల । చే నధివాసితము ల్తురుష్కజా
త్యున్నతసింహనాదముల । నుద్దలితంబులునయ్యెని త్తఱిన్. 48

తే. ప్రబల నృకరోటికోటిహా । ర ప్రచలిత
శూల పఙ్క్తిపరీతత । నాలికేర
షండఖండన మున మేల్మి । సడలిపోవ
ననరుచుంటిని మధురోప । వనముఁ జూచి. 49

ఉ. ఎచ్చట మచ్చికంటు లెల । యించెడు నందెలసుందరధ్వను
ల్నిచ్చలుఁ గ్రమ్ముకొంచు రమ । ణీయతరంబుగ మున్ను
దోఁచె నా । రచ్చల నిప్పుడుం దలప । రాని ద్విజాతులకాలి
సంకెల । ల్వచ్చెడు వీనులం గలగల । ధ్వనితో నృప!
యేమి సేయుదున్. 50

క. ధరణీ నాయక! లూతలు
వెరవున దారములనల్లి । వెట్టిన వలలా
హారిహారి! వింటివె పురగో
పురముల బొమ్మలకుఁ బట్టు । పుట్టములయ్యెన్. 51

తే. ఏగృహాంగణములు చల్వ । లీనుమంచి
గంధపుజలంబు జల్లఁ జె । ల్వొందె నాఁడు
నేఁడు జెఱఁబడ్డ సతుల క । న్నీటఁ దడిసి
యవియు నెడద దహించెడు । నవనినాథ! 52

ఆ. చిత్తమంత చెడదు । జీర్ణ వనంబుల
ఘూకలోకవికట । ఘూత్కృతులకుఁ

పారసీకభాషఁ । బలుక నెంజలిఁగొన్న
చిల్కలం దలంచి । చెదరె నధిప! 53

మ. జలకేళిం గొనియాడు తొయ్యలుల మే । ల్చందోయిఁ గం
దంపుఁ బూ । తల నొప్పారెడు తామ్రపర్ణిజల మే । ధర్మం
బుఁబోనాడి దు । ష్టులు హింసించెడు గోశతంబు వలన
న్సోలాడు రక్తాంబు ధా । రల శోణత్వముఁ దాల్పఁగా
వలసె భూ । రామా మనోవల్లభా! 54

చ. అమితములైన యూర్పులర । యమ్మున నెండిన వాతెఱల్
శ్లథ । త్వముఁగొని చిక్కువడ్డకచ । పాశములున్
బహు బాష్పవారి పూ । రములఁ బరిప్లుతంబులయి ।
రంజిలకుండిన లోచనంబులై । భ్రమిదుల మోములుండఁ
గని । దారిత మానస నయ్యెద న్నృపా! 55

సీ. అంతర్హితం బయ్యె । నకట వేదవిరావ
మడఁగిపోయెనపో న । యంబుడంబు
ధర్మవృత్తం బార । దారిలేనిద యయ్యెఁ
జారిత్ర పరిశుద్ధి । చదలఁ గలిసె
సుకృతాభిధేయంబు । సొదఁ జొచ్చె నద్దిరా!
యాభిజాత్యం బస్త । మయము నొందె
వెనుకటివలె దేవ । విభుఁడు వర్షింపఁడు
వసుధ యీనేరద । వసుసమృద్ధి

తే. యవనులు హరింప మిగిలిన । యట్టివారి
శమనుఁడు హరింపఁ జొచ్చె న । సమయ మసర

యేమి చెప్పంగఁ గలదు మ । హీకళత్ర
కలి యొకఁడె ధన్యుఁ డీనాఁటి । కాలమునకు. ✓ 56

క. జనపతికి సుదతి యిమ్మెయి
ఘనగర్వితమైన యవన । కథఁ దెల్పు చొగిం
దన మహిమ నొక కృపాణముఁ
గనుపింపం జేసె భీతి । కరముగుదానిన్. 57

సీ. కంచుకం బూడ్చెడు । కాలోరగం బన
వెండి కోశము నుండి । వెడలుదాని
క్షయకాలమున భద్ర । కాళిమైఁ బూయు నా
లాగురుద్రవ కాంతు । లమరుదాని
దాపింఛ నీల మం । తర్దీప బింబమై
మెఱపుతోఁ దొలిమబ్బు । మిగులుదాని
దన మేని చాయల । దహాస హార్యము కాని
క్రొత్త చీకటిఁ బాదు । కొలుపుదాని

తే. దానిఁ గనుఁగొని పగవారి । తలఁపుఁబోండ్ల
కనుల నీరెడలించుట । కారణముగఁ
దనకన ద్రోషవహ్నిను । ద్ధామమైన
ధూమ దండముగా నెంచె । భూమిజాని. 58

తే. ప్రణయమున వెంటవచ్చిన । పాండ్య చోల
రమల కర్ణోత్పలావళి । రహిఁ దనర్చు
నాయసివరంబు ముందట । నాహరించి
మఱల నాకొమ వలికె భూ । మఘువు తోడ. 59

ఉ. మున్నఖిలామరాయుధస। మూహము భాగములం గ్రహించి
యీ | చెన్నున విశ్వకర్మ యసిఁ । జేసి యొసంగఁ బినా
కపాణియుం | బన్నిన దైత్య దానవ స । మాజముఁ
గూల్చి తపంబు మెచ్చి సం | పన్నిధియైన దీని నల ।
పాండ్య నృపాలున కిచ్చెఁ బార్థివా! 60

ఆ. అదియు మొదలుగాఁగ । నాతని వంశ్యులు
దీనిఁ జేతఁబూని । తేజ మెసఁగ
నవనిభాగ మెల్ల । నప్రతిశాసన
ప్రథితి నేలిరింత । వఱకు భూప ! 61

తే. ఇప్పుడు కాలవశంబున । నపగత స్వ
వీర్యులగు పాండ్యవంశ్యుల । విధ మెఱింగి
మానవేశ్వర! నీకు నీ । మండలాగ్ర
మర్హుఁడ వటంచుఁ బంచె ఘ । టార్భకుండు. 62

చ. దురమున దీనిఁ దాల్చియతి । దుస్సహ తేజ మెసంగఁ గా స్వభా
వరుచిరసాహసుండ! రిపు । వర్గమడంచుట యెంత పెద్ద నీ
కరయుఁగ వేసవిం బహువ । నావళు లేర్చు దవాగ్ని మారుతా
దరణము తోడుగా నొకని । దర్పము మెచ్చునె భూపురందరా!

ఉ. సంగర రంగమం దెపుడు । సత్త్వము వోవదు దీని శక్తిచే
నంగముఁ జేరి చక్రముస । లాసి గదాదులు నోంపలేవు దీ
నిం గొని నెత్తుటం దడిపి । నింగిఁ దటిచ్ఛట కీడు జోడు నా
భంగి నటింపఁ జేయఁగన । వచ్చునె కాలున కేని నిన్నరిన్.

తే. దక్షిణంబైన మధుర యం । దలి నృశంసు
గంసు మాదిరి యవనేశుఁ । గాసిపఱిచి

మహితబలమునఁ బార్థివ । మండలమునఁ
గృష్ణు నవతార మనియెదు । కీర్తిఁ గొనుము. 65

తే. ఇతరులు మనంబుతోఁ గూడ । నెనయరాని
మూఁడు జగములఁ బాలింప । మొనయు దీక్ష
కై యొసంగిన కటకంబుఁ । గరమునందుఁ
గ్రొత్తగ ధరించుచుంటివే? । కువలయేశ ! 66

మ. విపులశ్మశ్రుకము ల్మృగేంద్ర నినద । స్ఫీతంబు లుద్రిక్తర
క్తపరీతాక్షికము ల్శిరస్త్రయుతము । ల్త్రాసావహభ్రూకుటీ
కపటస్ఫూర్జితఖడ్గఫాలముల్ హతతులు । ష్కశ్రేణిశీర్షంబు లీ
విపులస్వర్గ మలంకరించెడుగతి । న్వీక్షింపు ముర్వీశ్వరా !

క. భవదీయ విక్రమార్కుఁడు
గవలించెడుఁగాత జన్య । కల్యంబున నా
నవపాస మర్త్యదోషపు
యవనీస్మిత చంద్రికా మ । హో వికసనముల్. 68

క. వినయాభావ దవానల
మును ధర్మాభావ ఘర్మ । మును గూర్చిన భూ
వనిత పరితాప మార్పవ
యనిఁ జచ్చిన పగఱనెత్తు । రను తోయమునన్. 69

శా. ఆపల్గాశలరక్తమాంసములు క్ర । వ్యాదూ్భతభేతాళర
క్షోపస్మారపిశాచముల్తనియ నా । హారంబుగా నియ్యసిం
బాపైకప్రవణుండు పుష్కవిభు వి । శ్వద్రోహి హింసించి సం
స్థాపింపన్వలె రాము సేతువు దరి । న్స్వామీ! జయస్తంభముల్.

మ. అవనీనాయక ! బాహుశాలివగు నీ। వారంభముం బూని సే
తువుఁ గట్టింపఁ గ వేరజాకరిణియుం। దూర్ణంబ వేగంబుఁ బా
సి వినోదావహ యానలీల లెసఁగ। న్సేవించుఁ దద్రాజల
క్ష్మివరించున్మని యానఁ జేకెడు శుభ। శ్రీ లెల్ల వేయేటికిన్.

క. అని పలికి మండలాగ్రం
బును జేతికొసంగి రాజ। పుంగవ! సెలవా?
పనివినియెదఁ గనుఁగొనియెద
నిను మఱలం గన్నులార। నిహతారిచయున్. 72

తే. అనుచు విభుమోముఁ జూచుచు। నరిగె గరిత
మేదినీపతి యప్పుడ। మేలుకాంచి
యర్హ్యకృత్యములం దీర్చి। యాప్తజనులఁ
జేర్చి రాత్రిచరిత్రంబుఁ। జెప్పి పిదప. 73

మ. హితులారా! కలకల్ల యన్న నుడికా। దిచ్చోటఁ జాటెలనగా
చితిరేకుంభభవుండు పంపిన మహా। సింగంటి మేటిశ్రీ
క్షితిలో రుద్రుని సామ్మటన్న నగుఁ బో। కీర్త్యండనై నాడఁ
మ్మతి నేనింతయు మోసమున్నఁ జెపుడా। మీమీ యభిప్రా
యముల్. 74

తే. అనిన నందఱు నేకవా। క్యముగ బలికి
రయ్య! జయమగుఁ గాత మీ। యమ్మకఁ బుష్ప
చల్లఁగా నెల్లవారికి। సౌఖ్యమబ్బుఁ
గాత! నినుఁ బోటి కిట్టివి। కానిపనులె? 75

మ. మునుమున్నాడి యయోధ్యరామ సుతుఁ గొం। పోలెటె
పేర్మిం జగంబునఁ ద్వాదృశులు ఘారణాత్రజనను। లో

ఘన్యసామాన్యులే? । జననాథాగ్రణి శస్త్రనాయుధ
మునో ॥ జందాల్పఁగాజెల్లు వి। షున కే కాక సుతుండ్రు
డర్హుఁడెమును ॥ లూహించితుంటిత్తగన్.   76

తే. యవనపతి సామమును వినఁ ॥ డగును బోరు
కలనఁ గెలిచెదవీవు ని ॥ క్కము కుమార!
యేది యెఱ్ఱిన నొకదూత ॥ నాదిపలుక
నేర్పుగలవానిఁ బుచ్చుట ॥ నీతిమనకు.   77

మ. అనినస్సంచిదియంచుమెచ్చిపతిశౌ ॥ ర్యాదార్యగాంభీర్యము
ల్గనవే యన్నటులున్న వానిఁ దపుణు ॥ దగోప్యజ్ఞులుం
గేరలా। వనినాథాత్మజుఁ జూడ వాఁడెటేఁగి దే ॥ వా!
పోయిరా నేర్తునీ। పని సాధించెన నన్నుఁ బంపుమని త ॥
ద్భావంబెదం గొల్పుచున్.   78

క. తగురీతి మాటలాడెదఁ
బగతుఁడు లోఁబడిన మేల ॥ ప్రబలినమఱి సం
యుగము సమకూర్చి వచ్చెద
నొగి సన్నాహంబుఁ గూర్చు ॥ చుండుము మధీశా!   79

క. అని సందేశంబును మదిఁ
గొనియాతఁడు కడచి మధుర ॥ కును జని యవనా
వనివిభు నొచితితోడం
గని వాఁడడుగ న్వచింపఁ ॥ గాఁ దొడఁగెనిటుల్.   80

మ. యవనాధీశ్వర! విన్మునేను దురిత ॥ వ్యాపాది కర్ణాటభూ
ధవ సూనుండగు గంపరాయ విభుదా ॥ త్యంబాత్మ గీ

ల్కొల్పి ని । స్నవలోకింపఁగ వచ్చినాఁడ నసనే । లాంతురూ
రులుం జేరులీ । పవధానంబున నంటివే యొడల స్వా ।
స్థ్యంబే హితుల్ యుక్తులే? 81

క. ఈదేశపు మర్యాదల
నాదరమింతైన లేక । యన్యాయముగా
మేదిని నేలెద విదిమున
యోదనమునకా? నృపాల! । యొదవిసదాదిన్. 82

క. నీచెడుగుఁ దనము దేశము
నీచత్వం బెనయుటయు వి । నిందిత గతినై
యాచారము చెడుటయు విని
త్రావనఁ గోపించి పనిచె । రాత్మజనిసన్నున్. 83

క. ఇక్కడివారలు కొందఱు
కక్కసమునఁ బోయి నీవి । కారము లెల్ల
న్నొక్కి పలుకంగ రుద్రుని
పెక్కువతన మూనె నకట । పృథ్వీశుంకున్. 84

సీ. కాంచీపురము వద్ద । కలిగిన కలహంబు
రాజ గంభీరంబు । రాపు వపుపు
సపరిచ్ఛదంబుగాఁ । జంపేంద్రుఁ జంపుట
యెఱుఁగవో ప్రాణంబు । లింపుగావొ
కర్ణాట నరపతి । కారుణ్య పాథోధి
యాశ్రయించిన నీకు । నభయ మొసఁగు
దేవ ద్విజన్ముల । గోవుల హింసింపఁ
జనదు పరస్త్రీలఁ । జెనకరాదు

తే. పొదువుఁ గోసినఁ బాల్ద్రావఁ । బోలు నెట్లు
ప్రజల హింసించి గాజేమి । బావు కొనెడు
నల మహీపతి శాసన । మనుసరించి
యేలుకొను మీవ యీనేల । నింతయే ? 85

శా. లేదా! యూరకపోదు నీదురితమో । లిస్సర్వసౌఖ్యంబులీ
లోదాక్ష్యంబునఁ బొంది బొందియసువు । ల్ముంజేతఁ గీలించిపృ
ధ్వీ దారాగ్ర కరాంచలోగ్ర నటనో । ద్వృత్తారి వీరాసృగా
స్వాదోన్మద్యదసిద్విజిహ్వమునకు । న్భక్ష్యంబవై పొమ్మికన్.

మ. అనినం గ్రుద్ధకరాళవక్త్రుఁడయికో । శాకృష్టఖడ్గుండు యా
వననాథుండు విలోచనాంచలముల । న్వహ్నిస్ఫులింగాళి రా
ల్పనిజాప్తాస్యములట్లయుండనదియె । ల్లంజూచి కేలాచి, రా
జనసింహా! యని పిల్చిడాచితనకో । షంబిట్లనెన్వానితోన్.

తే. చిలుకలుం బోలె వీసులు । పలుకుమనిన
పలుకుఁ బడులనె వాక్రుచ్చు । వారుగాని
దూతలకు స్వార్థమున్నదే? । భూతలేంద్ర!
యెదిరికవ్వాసనభ్యులే? । యిది యెఱుఁగవె? 88

ఆ. రాకొమారు నడుల । రాణఁ దెల్పుచునుంటి
నిపుడు రిత్తబీర । మేల? మనకు
నీదురాజసమున । నెఱిదప్పెఁ బునరుక్తిఁ
బలుకవలసె సైప । వలయునయ్య! 89

క. గోవధము మాని భూమీ
దేవుల తెసవునకుఁ జనక । దేవాలయముల్

కావరమునఁ బడఁ గొట్టక
నీవేలిన మేలకాక । నేలయొకంటుకే. 90

తే. ఊరుఁ బల్లెలఁ జేరక । యొటగియుండి
పుడమి పన్నుల మాత్రము । ప్రోవు సేసి
కొనుచు నూకరి వెట్టుచు । కోపముడిగి
మానవతులను జెనకక । మనుమునీవు. 91

క. ఈ సన్మార్గంబున నడుచుట
యేమారుపు గలిగె నేని । నేమువిధింపం
గా మొనయుశిక్షఁ జెందఁగ
నీమది నిశ్చయము సేసి । నెగడినఁ జుమ్మా? 92

శా. ఈ నిర్బంధము నాకు నేలయని పో । నీపూని పోరాడనే
రా నెంతేనది లెస్స మామక భుజా । గ్రవ్యగ్ర ఘోరాసిధా
రానిర్భిన్న గళుండవై చనుము ధీ । రత్వమ్ము నావాటించియా
శౌనాశీరు పదంబునన్నిలువ వాం । ఛల్గొనుసీ కున్నేకిఁ.

క. ఈ యుభయమును వచింపక
పోయిన వేయేల గర్వ । మును భోగేచ్ఛం
బాయ విడిచి కుజనుల కగు
నాయూ వనములకుఁ బొమ్ము । యానవవిభుఁ డా! 64

తే. అనుచు విస్పష్టముగఁ । బల్కి యతఁడు సతని
వారు నేమనువారో నీ । వారకంబుఁ
దెలిసికొమ్మనె నృపుఁ డేనుఁ । దెలుపు కొంటిఁ
బోయివచ్చెద నేమిచె । ప్పుదురు మీరు. 95

మ. అనిన న్మీసలువచ్చెహిందువులకా । రా! పట్టి కట్టుఁడు వీ
నిని తర్వాత నతండె వచ్చెకనుఁ బో । నిర్ఘాతసంఘాతసం
జనితాగావధనుర్విముక్తశరసం । ఘన్నాత్ముఁడై మూచలం
బునవిక్రాంతిబలంబునంచువడిని । ష్పాల్ ద్రావాలుకన్గోయితోఁ

తే. కత్తివెఱికెడు సుల్తానుఁ । గాంచిలేచి
బద్ధపరికరుఁడై చుట్టుఁ । బాఱుతెంచు
చున్నసామంత నృపతుల । సన్నలెంచి
చొప్పు తప్పెనటంచునా । శూరవరుఁడు. 97

మ. బలశాలీ! తగు దూతలం బొదున నీ । వాక్రుచ్చెసం దేశ
వా। క్యలనల్మా చెవికిఁ లభింపవు కదా! । కానిమ్ము
దోశ్శాలి! నీ। బలగ మ్మెల్లెడఁ గ్రమ్మదెంచె నల కం ।
పతాన్మతలేం ద్రుండుపై। సెలవీలేదని జంకుచుంటి నిది
యుం । జిత్తంబునం జేస్వమా. 98

ఆ. నీదు పాపఫలము । నీఁదలంచె విధాత
వచ్చుచుండవచ్చు । వనజనాభు
నంశమైన రాజ । హార్యక్షుఁ డలకంప
రాజశేఖరుండు । నాజిఁగోరి. 99

క. సన్నద్ధుఁడవై యుండుమ
యన్నా! వచ్చెదము సెలవు । లా నాకిచ్చో
మన్నిలోక మెత్తా! చను
చున్నాడను కాచికొను మొ । హా! నీవారిఁ. 100

తే. అనుచుఁ దనుముట్టవచ్చు న । యన్వన బలము
వెడ్డువెట్టి తొలంగి య । వ్వీరవసుఁడు

వచ్చి యవ్వార్త లెఱిగింపఁ । బార్థివేంద్రుఁ
డదరిపడి సేనలకు దాడి । కానయిడిన. 101

సీ. దూరగ సంభిన్న । తురగహేషా ధ్వని
వారణావార్య ఘీంకా । ర రవము
రథ్యావిపర్యస్త । రథనేమి నినదంబు
పత్తిత్వరా సమా । పత్తి నాద
మన్యోన్య వీరవ । రా కారణాక్వాణ
మతివేల సంభృత । ప్రతి విరావ
మూర్వీసువాశీ స్స । ముత్థ నిస్వానంబు
చారణ స్తుతిసంస్తు । తా రవంబుఁ

ఆ. దోడుగాఁగ నెగడె । దోధూయమాన క
ల్పాంత సింధుకాంత । దంతురాతి
రావ నిబిడతరధ । రానభోంతర భాగ
భేది భేరికా ప్ర । ణాదనంబు. 102

శా. పాతాళాహులకండ్లకుంజెవుడుని । ర్వాహించిస్వస్ఛమూ
చేతోవ్రాతమగల్చిసంధు లొగి వి । చ్ఛిన్నంబులై పోనజాం
డాతీతంబయి యుగ్రభైరవ సహా । స్రాహీన సింహా రవ
భ్రాతృత్వంబు వహించి మించె దర సం । పాద్యానక
ధ్వానముల్. 103

శా. సామంతుల్పరివారయుక్తముగను । త్సాహిల్లికై సేసి యు
ద్దామాటోపముతోడనాయితముగాఁ । దత్తజ్జన స్తోమముల్
సామగ్రుల్సమకట్టుమండ నగరీ। చంద్రాస్య యుద్రిక్తమా
స్వామి ప్రేమకు నీడుగా మెలఁగఁ ద । త్సంసిద్ధనుమ్బద్ధుఁ డై.

తే. మంగళాలంకృతుండగు । మానధనుఁడు
సతుల జయజయ శబ్దవి । స్తరము వినుచు
నాంగిక నిమిత్తముల నెంచి । యలరు మోముఁ
దమ్మితో నెక్కె భద్రదం । తావళంబు. 105

క. శ్రేయస్సముదాచారత
నాయెడఁ గర్పూర మంగ । ళారాత్రికలం
దోయజముఖు లెదురుకొనన్
రాయఁడొసఁగె వారికెన్న । రానిబహుమతుల్ 106

ఉ. అంతటయానమంగళము । లాత్మకునుత్సవముం బొనర్ప భూ
కాంతుఁడు రాజమార్గమొడి । కంబుగఁ జేరిన మేడలెక్కి సీ
మంతినులాదరం బెసఁగ । మావిభుఁ డేచి జయించుఁగాత కా
లాంతకర ప్రతాపమున । నంచొగి సేసలుజల్లి రెల్లెడన్.

శా. తూర్యారావము లుల్లసిల్ల బలసం । దోహాబ్ధికౌతూహలా
వార్యస్పర్శన చాలితంబయి యఖ । ర్వప్రౌఢిమిన్నందగా
శౌర్యాంభోనిధియైన కంపవిభుఁడా । సామంతభూకాంతుల
న్మర్యాదల్దగ నాదరించి భటుల । న్మన్నించిసాగించినన్.

సీ. అడుఁగడుఁగున నుర్వి । యడఁపు సైరించుఁగా
కోదరపతిఁ గ్రిందు । మీఁదు సేయ
మార్తాండ బింబంబు । మాటు వుచ్చిరజంబు
సురలకన్నులనిండి । మెరమెరమన
నేడు భూధరములఁ । బీడించి భేరికా
భూరి భాంకారంబు । భోరుకొనఁగ

హేతిధారామహో । ద్యోతముల్లయకాల
విద్యుద్ద్యుతులయల్లి । బిల్లిఁ బెఱప

ఆ. నడువఁజొచ్చెనధిక । నరగజ వాజి ర
థప్రధానవాహి । నీ ప్రవాహ
మెదురులేక లోక । మెల్లఁ గీర్తింపఁగా
భీమకాంత యాన । విభ్రమముగ 109

శా. ఆరాజన్యుఁ డనన్య వైభవముతో । నాగస్త్య దిఙ్మార్గ మం
దీరాణ న్వడిఁబోయి పోయి యవనా । ధీశుం డనీశుండుగా
గారా మొప్పఁగ సేతుబంధనమునం । గావేరి దాటించి సే
నారత్నాకరపూరమున్మధురస । న్నాహంబుతోఁ జేర్చెనన్.

క. రాకలు పోకలు నుడిగెం
జేకొన రావయ్యెఁ దమకుఁ । జేరెడు ధనముల్
వాకిళ్ళు మూయఁబడె రథి
నీ కలితాటోపములకు । నిలువఁగ రామిన్. 111

క. పంజిన మూకలు ముట్ట వె
సం జెడు వప్రమును యవన । జనపతి గని లో
నెంజిలిఁ గొని యదిరిపడెం
గుంజంబునఁ జిక్కువడ్డ । కోప్పులి పీకన్. 112

శా. అంతం బంతములూని దుర్గముల హో । హాకారము ల్వ్యాప్తవి
క్రాంతుల్బొబ్బలునార్పులుం జెలఁగఁగాఁ । గర్ణాట మోధు
ల్చయ । ప్రాంతంబు ల్వడిఁబ్రాకి యుద్ధవిడిఁ ద । త్ప్రత్యర్థి
సార్థంబు న । త్యంతంబు న్వెఱఁబాఱఁ దోలుటయుఁ గ్రో
ధంబై తురుష్కేశుడున్. 113

శా. ఏమీ! హిందువులింతవారలయిరా! యీనాఁటనాతోడసం
గ్రామంబుం దలవెట్టి రింకఁ దడవం గా నేల యీ నేల మే
దోమాంసాసృగపారపూరములనీ దుంబో పిశాచౌఘముల్
సామర్థ్యంబున ముట్టికొట్టుఁడరులన్ సామంతులారా! యనిన్.

వ. అని యివ్విధమ్మున నంబునిధి కెనవచ్చు నిజధ్వజినిం గాని యూడి యానయిచ్చి రణదుందుభులు మ్రోయించి సన్నద్ధంబగు దురగం బధిరోహించి మించినకుతుకమ్మున నాత్మతమ్ముల నెంచక దక్షిణద్వారమ్మున వెడలి కడువడి నుడివడు వెడమూకల వెంబడిఁబడి కొల్లలు సేయుచున్న యన్నరాధిపు వార్త విని కంపభూనిలింపనాథుండు తన వరూధిని నేకముఖంబు సేసికొని యెదుర్కొనుటయు, నత్తఱితాకునఁ బదాతులు పదాతులఁ గవులు గరులఁ హరులు హరులఁ దేరులు తేరుల నెనసి వింతగాఁ గొంత సేపు పోరి పదంపడి యన్నియమమ్ము నిలువమి నావేశంబు వచ్చిన రీతిఁ బొంగి యయ్యుర్వరువాగును తన కడ్డమైన చతురంగ బలంబు నసర్గళ ప్రసారంబగు బాహావిక్రమంబున సమయించి యద్భుతం బాపాదించె నాసమయంబున.

సీ. దుందుభి క్వణమున ద్రుహిణాండ మగలెఁ బో
తామ్రపరాగము రేఁగి మాటి వైచె
బలముల సందడిఁ బ్రబలెఁబో యుష్ణంబు
కరికరాంబువు లేచి కప్పిపుచ్చెఁ
బడగల నీడలఁ బరగెఁబో చీకట్లు
చూడామణుల వెల్గు చుట్టివచ్చె

గుఱ్ఱాల గిట్టలఁ । గ్రుంగెఁ బోమేదిని
యాయుధంబుల పొడు । లందుఁ జొచ్చె

ఆ. నారి? భర్మగర్భుఁ । డమరిచియుంచెఁ బో
బోసికర్వమైన । మాసిగలిటు
కాని పుడమిఁ బడెను । కరినరజాతుల
ప్రిదులు నాయువునకు । నదుకులేద. 116

వ. అప్పుడు కొందఱు పలకలతోఁ బరుల యలుగులవానలు వారించుచు నెఱుఁగరాకుండఁ గత్తులు విసరి వారి తురంగమ్ముల చరణమ్ము లెల్ల నొక్కుమ్మడి నఱికి పగసాధించిరి. మఱికొందఱు జాఱిపడిన కైదువులఁ గొనునంతరము లేక మార్తుర నూపుమాప భీము ననుకరించిరి. వేర కొందఱు తమ యాయుధంబులు ధానుష్కశరకృత్తంబులయి సదంతావళంబుల దంతంబులు వెఱికి త్రోపాడఁ జొచ్చిరి. ధానుష్కులశశాంకశకలాకార కాండంబులఖండితములైన శుండాల శుండాదండంబులు కుండలీంద్ర కులంబులు పారిక్షితుసవనాగ్ని కుండంబులం బలె రక్తహ్రదంబుల నవభృథంబుగఁ బడియె. కృపాణ పాణులచేతం భిన్నములగు గుంభి కుంభములనుండి రక్తసిక్తంబులై యున్ముక్తంబులైన ముక్తాఫలంబు లుక్కుతునుకలుంబోని వీరవరుల సంఘట్టనమ్మున రేగిన రవ్వలను భ్రాంతిఁ గలిగించె. ఒక్క యాశ్వికుఁ డొక్క దంతావళము తలఁ బ్రద్దలుసేసి సత్వరముగఁ దిరుగుసంతలో నది వాహనముతోఁ గూడ వాని నేలంబడవైచి పాదఘట్టనముల నూపుమాపె. మఱి

యొక్క దంతిపోతము కత్తివిఱిచి ప్రతివీరుని పాదములు
వట్టి దూరముగాఁ బైకి విసరివైచి పడునెడకుఁ దనదశన
ద్వయమునెత్తి గుఱిసేసి మడియించె. నింకొక గజపతిచే
నెగయవేయఁ బడిన యసిద్వితీయుండగు తరస్వి దానిస్కం
ధమ్మునం బడి హాస్తిపకునడచి స్వయముగ గజాధిరో
హుఁడై మార్తురయెదుటఁ బరాక్రమించె, నత్తఱిఁ గొందఱు
రక్కసులు భిన్నకుంభములగు కుంజరంబుల క్రొత్తనెత్తు
రుత్పుష్కరనాలదండములతోఁ బీల్చి ముత్తియము లుమి
యుచు సంతసమునఁ ద్రావిరి. చక్రాయుధ ములచేఁ
దెగి కందని కాంతిగల యోధోరణుల మూర్ధంబులఁ
గ్రింద పడక మున్న ముగ్ధనిశాచరాంగన లవతంసార్థ
మేరికొనిరి. జిష్ణుత్ప్రతో సంతఃప్రవిష్టములగు పతత్రు
లచేఁ గదలుచున్న ద్విపకుణపమును సమీపించి సతృష్ణ
మయ్యు నొక్క సృగాలమ్ము సజీవబుద్ధిఁ దొలఁగి చనియె.
గోషణుఁడగు ద్వేషణుడు పృషత్క సర్షంబు దన్ను
నిషూదింప నిలింపత నెనసిన యొక మానవుఁడు పెద్దగఁ
గొనియాడుచు నతనిపై సహర్షముగ బుష్పవర్షములఁ
గురియించెను. తనచేతి కుంతమున భేదింపఁ బడియు నెది
రించి తన యురస్థలంబుఁ బ్రద్దలు సేయుచున్న ప్రతివీరు
నొకవీరుడు మెచ్చుకొనియె. గుణములయందలి మచ్చర
మెవ్వరు వహింతురు! ఒకానొక భటద్వితయము చిరకా
లము పోరాడి యన్యోన్యాసి ఖండితోత్తమాంగమై బొంది
విడిచివెంటనేమైత్రి మెఱయదివ్యపురి బొందె. సంగ్రామ

కానన మెల్లఁ జుట్టి వచ్చుచు దర్పోజ్జ్వలులగు నరపతి
మృగపతులు కొందఱు ప్రత్యర్థి పార్థివ కుంజరంబుల
మూర్ధంబుల వాడిగల కొనగోళ్ల భంజించిరి. ఇంక ననేకు
లనేక భంగులఁ బోరాడుట కనిమిషులు సంతసించిరి,
కాని యా సందడి కయ్యం బితరుల కిట్టిదని వర్ణింపరాని
దయ్యె నట్టియెడ.

మ. తనబీరం బరివీరులుం బొగడ ను। త్సాహ స్ఫురన్మూర్తియై
జననాథాగ్రణి చిత్రసంగర విధి। త్పన్నించియె చొప్పటఁ జూ
చినఁదానై ప్రలయాబ్ధిమత్స్యపతివా। సి న్వాజివ ర్తింపఁగాం
చనపుంఖప్రదరంబులంబఱపియు। త్పాదించెఁద త్సైన్యముల్.

క. ఆవిభుని వాజిరాజము
ఖావని ఫేనంబుమెఱయ। నాలములోనం
జేవసెడి పాఱువైరి మ
హావీరుల నవ్వుచున్న। యనువునఁ దోచెన్. 119

మ. ఇభము ల్దగ్గతులు న్సకంకటముగా। నేకప్రహారంబుచే
నభితో భిన్నములైన దేహములను। న్నట్లున్నచోఁ గొల్లఁద
ద్విభుమూర్ధన్యవిమర్దమార్గము లెసఁ। దేహంబులేదంచుదుం
దుభు లొక్కుమ్మడి మ్రోసె నాకసము నం। దోరంబు
గాన త్తఱిన్. 120

శా. వీరుల్వాలుఁగృపాణపాణియయిన్వ। ర్వీధిన్సురల్మెచ్చగా
నారాజన్యుఁడు కుంభికుంభ తటని। ర్యద్రక్తపూరంబుము
క్తారత్నంబులుదోయమున్నికతలుం। గాసంగరక్ష్మాస్థలిన్
శ్రీరంజిల్లఁబరశ్శతంబులు సృజిం। చెం దామ్రపర్ణీనదుల్.

క. తత్తోమరసుత్తములై
ముత్తెములం గురియు ద్విరద । ములు గుహాశక్త్యా
భిత్తమయి హంసకుల సం
పత్తినెనయు క్రౌంచగిరివి । భంగ గబళించెన్. 122

తే. మించిసత్వర మెదిరించు । మృగకులంబు
నాతరక్షువు కొనగోళ్ల । నడచుభంగి
వీరవసుఁడేచి యాజిఁ బ్ర । వీరహృదయ
ముల నలగఁగొట్టె ఛురికా స । మూహమేసి. 123

తే. రాజ మార్తాంశుఁ డరుల శి । రస్త్రయుతము
లుద్గత విలోచనములైన । యుత్తమాంగ
ములు శరీరంబులోనికి । మునుఁగఁ బాఱ
ముద్గరంబున రణకేళి । బొలుపుసూపె. 124

శా. నానాయుద్ధవిధిజ్ఞుఁడై విభుని నా । నాహేతిజాలంబులన్
నానావైరిచమూసమూహములు వి । న్యస్తంబులై
తత్క్షణం । బానద్ధక్షయకాల హవ్యవహ దీ । ప్యజ్జ్వాలికా
మాలికా । ధీనాంభోనిధి వారిపూరముల మా । ద్రిన్రూ
పఱెం బెంపఱన్. 125

ఉ. రాముఁడు సేయఁ డింత భృగు । రాముని మాటకుఁ బూట
యెద్దియు । ద్దాము రణప్రకాశుఁడు పృ । థాసుత మధ్య
ముఁడేనిఁ బూనఁ డా । భీముఁడు కొంతకొంత తని । విం
గలిగించెనుగాని నాఁడు నేఁ । డీమహిజాని పెంచెఁగల ।
హేప్సితుఁడైనమహర్షి హర్షమున్. 126

ఉ. పోరునఁ బోఱు నాత్మబల । ముం గని వజ్రినివృత్రుఁడట్లుని
స్ఫారిత ఘోరశార్ఙ్గుఁడయి । పార్థివుఁ బైకొన్నవాని వీరపా
ణారుణనేత్రభ్రూకుటిభ । యంకరఫాలుఁడుపుష్కపాలుఁడ
ద్వీరులు మూర్తమా మదమొ । విగ్రహమో యని
యెంచిరాత్మలన్. 127

తే. అశ్వరయమున వాఁగిని । రాయతమణి
గణవతియునైన వేశిప్ర । కాశమెనసె
నుఁడఁబోవుచున్న య । మర్షవహ్ని
రవ్వ లెగసెడునల ఘూము । రాజి యనఁగ. 128

తే. వానిచే నతిగాఢమా । స్ఫాల్యమాన
మైన శార్ఙ్గంబు నార్వి మ । హానినదము
చిరమునకుఁ దావువిడిచిపోఁ । జెలయుచున్న
జయకమల నూపురధ్వని । చందమొందె. 129

క. పరిగత బల్లాలవముం
బరాక్రమ పరాస్తచోల । పాండ్యప్రభు సం
గరసమ్ముఖయవనాధిపు
గరి విక్రము డెదుసుకొని మెఁ । గంపవిభుండున్. 130

శా. ఆకర్ణావని కృష్ణకార్ముకు లసం । ఖ్యాకాయుధ శ్రేణికా
వ్యాకీర్ణాఖిల దిగ్విభాగకులు వీ । రాగ్రేసరుల్స్వస్వదోః
ప్రాకట్యప్రతి రూపమైన ప్రధన । ప్రావీణ్యముంజూపిర
ప్రాకర్ణాట తురుష్కనాథులభి మా । నార్థంబుపైనర్థితోన్

మ. అవనీశానుఁడు వేయుబాణములు ని। ర్యాతంబులై తాకె న
య్యవనేశానునిఁ గాలరాత్రియతి ఘో। రాలోకనంబుల్వలెన్
యవనేశానుఁడు వేయుబాణములుని। ర్యాతంబులై తాకె న
య్యవనేశానునివీరలక్ష్మినవలీ। లాలోకనంబుల్వలెన్. 132

సీ. వలచి సౌఖ్యముఁ జెంద। వచ్చిన జయలక్ష్మి
సంగతి నౌ నఖ। క్షతము లనఁగఁ
బారసీక ప్రభు। బాణజాలంబుల
నౌ క్షతంబులు విగ్ర। హమున మెఱయఁ
గేరలేంద్ర ప్రాణ। మారుత భుజగమ్మ
లంధ్రాంధకార స। హస్ర ఘృణులు
వన్యావనీశాన। వనదవానలము లౌ
ప్రదరమ్ములన్వాని। మదమడంచి

తే. మించి జయకాంక్షితము తోడ। మేల్మి యెల్ల
సడల సాక్షాత్కలీంద్రు శీ। ర్షంబుఁ బోని
యంబరంబంటు ధ్వాంక్ష ధ్వ। జంబుఁ గూల్చెఁ
గల్పకాలాంత రుద్రుఁడై। కంపరాజు. 133

క. కన్నుల నిప్పులు రాలఁగ
నన్నేతయు నదరిపడి న। హామర్షముతో
మిన్నని మన్నని దెసలని
యెన్నఁగ రాకుండఁ గురిసె। నిషువర్షంబుల్. 134

మ. తలరింతేనియులేక చిర్నగవుతో। ధాత్రీకలత్రుండు న
య్యలుగుల్మాన్పుచుఁ బారసీకవిభురా। జ్యశ్రీకిన్ రేండ్లమం

గల సూత్రంబునుఁ బోని వింటిగుణము। ఖండించి తోడ్తో ననే
కఁసత్కాండపరంపరల్వఱపెఁ జే। కాలాదకుండ న్వెసన్. 135
శా. అంతంబంతము రోషము న్నెఱయవాఁ। డాశాస్త్రము న్నెవ్వఁచివి
క్రాంతుండౌఁ బ్రలయాంతకుండనఁ దురం। గప్రోతపర్యాణవ
ద్ధాంతాబద్ధ విలంబి కోశగతహా। సమ్మండలాగ్రంబు ని
శ్చింతుండై కొని మేను వెంచి జళిపిం। చెన్వేలుపుల్భితిలన్. 136
శా. కంపత్కౌమ్మతలనాథుఁడుం గొని యెఁ ద। తౌర్క్షేయక
వ్యాలమున్ । శంపాజాల విభావిశాలము సగ। స్త్యప్రీతి
వాచాలమున్ । సంపృక్త ప్రతివీర వంశదహన। జ్వాలా
మహాభీలమున్ । సంపన్నిర్జిత శూలి శూలము జయా।
శా పూర్తి సంశీలమున్. 137
తే. దురములో వాని విషజాత। ధూమ్రకాంతి
యైన కరవాల రేఖ క। రాగ్రధూత
యగుచు యవనాధినాథుఁ బ్రా। ణానిలములఁ
గ్రోలు భుజభుజగము నాల్క। వోలి నొలిచె. 138
శా. ఆ కర్ణాటకులప్రదీపుఁ డుపవా। హ్యప్రౌఢిసాహ్యంబునన్
వీక న్వ్యచ్ఛ విరోధిచేతి యసి సం। వేగంబు వంచించి స్వ
ప్రాకట్యంబు సురల్ నుతింప నిమిషా। ర్ధంబందు ఖండించె స
శ్రీకంఠౌయవనప్రధానుశిరముం। జేకొన్న దివ్యాసిచేన్. 139
కం. ఎఱుఁగదు సేవా వచనము
తెఱఁగదు దేవతలకైన। నెప్పుడు నిపుడో
ప్పుటి నేలఁబడియె నౌరా !
తఱియగుడుఁ దురుష్కనేత। తల యచలంబై. 140

మ. ప్రమదాపాది తురుష్కరాజ్య పదవీ పట్టాభిషిక్తంబు శీ
ర్షమిలందుల్లిన వామహస్తమున న । శ్వంబు న్నియమిత్రిం
చుచు । న్విమతుంగెల్వఁ బరిస్ఫురించుకరమా । వేగంబు
సూపంగను । న్న మహోవీరుకబంధముం బొగడె భూ ।
నాథుండు చిత్తంబునన్. 141

ఉ. మానసమున్నతం బయిన । మానవనాథుశిరంబుమీఁద స
మ్మాన పురస్సరంబుగ న । మర్త్యవధూకర పంకజాత సం
దానిత పుష్పవృష్టిపతి । తంబయియొప్పెస్వయంవరోత్సవ
శ్రీనిచితాక్షత ప్రకర । సేచనమంచుజనంబులెంచఁగన్.

తే. శాంతదావాగ్నిమైన వ । నాంతలక్ష్మి
గ్రహణదోషంబెడలి యున్న । గగనకమల
యస్తమదకాళియాహి యా । యామునరమ
క్షతయవనమైన దక్షిణా । శం దలిర్చె. 143

సీ. పాదావనతులైన । వైరివీరుల హత
శేషుల నపుడు ర । క్షించి మించి
స్వజనంబులకు నెల్లఁ । బసదనంబు లొసంగి
బహుజయస్తంభము । ల్పాదుకొలిపి
వేల్పుల విప్రుల । వృత్తులు పరికించి
రమణీయముగ నుత్స । వములుఁగూర్చి
సామంతులకు వారి । సామ్రాజ్యముల నిచ్చి
పౌరుల వృద్ధుల । గారవించి

తే. యర్థిఁగైసేసి తనరాక । నరయుచున్న
యన్నగరిఁ జొచ్చి మెచ్చి కం । పావనిపతి

శ్రీదలిర్పఁగఁ బట్టాభి । షిక్తుఁడయ్యె
బంధుజనులకుఁ గన్నుల । పండు వగుచు. 144

మ. తలిదండ్రు ల్వెలసిల్ల మిత్రతతి మో । దంబంద ధర్మంబు దె
క్కలివాయందగనర్థముంగొలువఁగాఁగామంబవామంబుగా
నిలయు న్నాకముచేతిలోనిదిగఁ గం । పేశానచంద్రుండుభూ
తలమేలె న్నతులుం గృతార్థులుగని । త్యశ్రీసమాశ్లిష్టుఁడై.

క. వాసలు తఱితోఁ గురియును
మానుగ సస్యములుఁ బండె । మనుజులు సుఖ సం
తానమున మిగిలి క్రతువుల
దానంబుల నాదరింప । దైవము మెచ్చెన్. 146

శా. గంగాదేవి యనంగఁ గంపవిభు భా । గ్యంబై నయిల్లాలునా
ఘుంగల్యాణగుణున్ మహాద్భుతచరిత్రుంగొల్చెవాక్పుష్పమా
లం గావ్యంబిది వీరముఖ్యముగ లీ । లం దీని నేనాంధ్ర భా
షం గారీకృపఁగూర్చిమీకొసఁగితిన్ । సర్వజ్ఞసేవాంచితా.

శా. విద్యావద్య విదూరధూ రధిగతా । విశ్వేశ్వరప్రీణన
ప్రోద్యోగప్రియ! తాడికొండ పురని । ర్వ్యాఘాదరప్రేక్షణా
స్విద్యచ్ఛాత్రసముచ్ఛ్రియావగత సం । వేద్యా! యశశ్చం
ద్రికా। తద్యోతప్రతిభాసితప్రతిదిశ । ద్యావాపృథివ్యంతరా

కం. ప్రాకృత సంస్కృత వాణీ
ప్రాకట్యనిరూఢిరూఢ । పాండిత్యరమా
ప్రాకృత గుణగణర
త్నాకర! రత్నాకరాయి । తాన్వయసోమా. 149

మాలిని.

సమధిగతకలాని । ష్పాదితాస్తిక్యసారా
విమలమనునయప్రా । వీణ్యమాన్యప్రచారా
సుమహితశివపూజా । శుద్ధబుద్ధాత్మధారా
నమలినరుచిదీవ్య । న్నాగలింగాఖ్యధీరా! 150

గద్య

ఇది శ్రీమదుమా మహేశ్వర చరణ నళిననిత్యసేవాస
క్తూసాది తానవద్య కవితాయోగ హృద్య మహితా
త్రేయగోత్ర పవిత్ర హనుమత్సు ధీతనయ విదితనయ
లక్ష్మ్యంబాగర్భశుక్తిముక్తాఫలాయమాన
వేంకట కవీంద్రాత్మ జత్వానూన హను
మాంబా శమీగర్భ హవిర్భుజాయ
మాన శ్రీదేవీసేవ్యమాన.
రాఘవనారాయణాభిధాన
ప్రణీతంబైన
శ్రీ మధురా విజయంబను వీరకంపరాయ చరిత్రంబునందు
సర్వంబును దృతీయాశ్వాసము.

సంపూర్ణము.

శ్లో॥ యదక్షర పదభ్రష్టం మాత్రాహీనం తుయద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవనారాయణ నమోఽస్తుతే॥

హరిః ఓం తత్సత్.

వలయువారు:—

బ్రహ్మశ్రీ ముదిగొండ నాగలింగశాస్త్రి

రామలింగేశ్వరపేట,

తెనా